# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

హైదరాబాద్ : సంపుటి : 01, సంచిక : 179, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) శుక్రవారం - 06 - సెప్టెంబర్ - 2024


## అరవింద్ కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌పై తీర్పును రిజర్వ్ చేసిన సుప్రీంకోర్టు...

- కేజ్రీవాల్ అరెస్ట్ ఒకరకంగా ఇన్సురెన్స్ అరెస్ట్ అని ఆరోపించారు
- లిక్కర్ పాలసీ కేసులో సీబీఐ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌లో అసలు కేజ్రీవాల్ పేరు లేదని సింఘ్వీ వాదించారు



## బంగాళాఖాతంలో అల్పపీడనం.. ఇక తెలంగాణలో ఐదురోజులు భారీ వానలే..!

ఐదురోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ

దక్షిణ ఒడిశా తీర ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడింది

హైదరాబాద్ : తెలంగాణలో రాబోయే ఐదు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని



## రేవంత్ రెడ్డి సర్కార్ కు బిగ్ రిలీఫ్.. జీవో 33ను సమర్థించిన హైకోర్టు

- జీవో 33 విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో ఊరట లభించింది
- రాష్ట్ర ప్రభుత్వం 33ని సవాలు చేస్తూ పలువురు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు




## ఉక్రెయిన్‌తో చర్చలకు ఒకే అన్న పుతిన్.. మధ్యవర్తులుగా భారత్, చైనా, బ్రెజిల్



తాజాగా రష్యా అధ్యక్షుడు పుతిన్ కీలక ప్రకటన చేశారు

ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం

అయితే ఇస్తాంబుల్ ఒప్పందం ఆధారంగా జరగాలని అన్నారు

ఢిల్లీ : గత కొ న్నేళ్లుగా రష్యా- ఉక్రెయిన్ మధ్య జరు గు తున్న యు ద్ధానికి ముగింపు పలకడానికి

## ఏఐ హబ్ గా తెలంగాణా..
## గ్లోబల్ ఏఐ సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి విజన్!

ఈ సదస్సును రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది

తెలంగాణలో ఏఐ డెవలప్మెంట్ కు 25 అంశాలతో రోడ్ మ్యాప్ ను రిలీజ్

ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ భాగస్వాములతో కలసి పనిచేసేందుకు సిద్ధం

ఏఐ సిటీలో ఏఐ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ఏర్పాటు

హైదరాబాద్ : తెలంగాణా రాష్ట్రంలో హైదరాబాద్ వేదికగా ప్రపంచ కృత్రిమ మేధో సదస్సు నేటినుండి రెండురోజుల పాటు జరుగుతుంది. హైదరాబాద్ లోని హెచ్ఐసీసీ లో ప్రపంచ కృత్రిమ మేధో సదస్సు ప్రారంభమైంది. ప్రతి ఒక్కరి కోసం ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ అన్న ఇతివృత్తంతో రెండురోజులు జరిగే ఈ సదస్సును రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది.



కృత్రిమ మేధా పరిజ్ఞానాన్ని ఉపయోగించటానికి, పరిశోధనలను ప్రత్సహించటానికి, ఏఐ పర్యావరణాన్ని ఏర్పాటు చేయటానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ భాగస్వాములతో కలసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఏఐ సిటీ లోగోను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

## ఏపీ పింఛన్ల పంపిణీలో అక్టోబర్ నుండి కొత్త విధానం!!



- ఏపీ ప్రభుత్వం కొత్త విధానంలో పింఛన్లు అందించడానికి రంగం సిద్ధం
- లబ్ధిదారులకు నేరుగా చేరేలా పలు కీలక నిర్ణయాలు తీసుకుంటుంది
- ఎల్ 1ఆర్డీ రిజిస్టర్డ్ వేలిముద్ర స్కానర్ లను కొనుగోలు చేసేందుకు నిర్ణయం

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పింఛన్ల పంపిణీపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.

## వలంటీర్లకు ఓకే.. చంద్రబాబు పెద్ద మార్పు..!

### అయితే.. ఇక్కడో కొత్త వివాదం తెరమీదికి వచ్చింది

- ప్రకటనలు లేకుండానే వలంటీర్లను విధుల్లోకి తీసేసుకుంది
- ఇంతలోనే ప్రతి నెలా 1న పింఛన్ల పంపిణీకి కూడా.. వారిని వినియోగించ లేదు
- అధికారులు ఆయా వివరాలు తెలుసుకోవాలంటే వారం రోజుల సమయం పడుతుంది
- వలంటీర్లలో ఎన్నికలకు ముందు రాజీనామాలు చేయని వారిని మాత్రమే ప్రస్తుతం విధుల్లోకి




వివరాలు 2లో..


అమరావతి: ఎంతా సైలెంట్‌గా జరిగిపోయింది. నిన్న మొన్నటి వరకు వలంటీర్లను పక్కన పెట్టిన కూటమి ప్రభుత్వం ఎలాంటి ముందస్తు సమాచారం.. ప్రకటనలు లేకుండానే వలంటీర్లను విధుల్లోకి తీసేసుకుంది. ఎన్నికలకు ముందు.. వలంటీర్ల వ్యవస్థ తీవ్ర రాజకీ యాల చుట్టూ తిరిగింది. వైసీపీకి అనుకూలంగా ప్రచారం చేస్తున్నారని..

## రాష్ట్రంలో 27,862 విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ సరఫరా: భట్టివిక్రమార్క



- తమ ప్రభుత్వం గురువులకు ఎంతో ప్రాధాన్యతనిస్తుందన్న భట్టివిక్రమార్క
- మన విద్యా వ్యవస్థ ఇంకా మారాల్సి ఉందన్న ఉపముఖ్యమంత్రి
- అందుకే స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడి

హైదరాబాద్ : తెలంగాణలోని మొత్తం 27,862 ప్రభుత్వ విద్యాసంస్థలకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు.

## సీఎం రేవంత్ పై కేసీఆర్ గురి - అనూహ్య నిర్ణయం..!!




తాజా వరదల పైన కేసీఆర్ స్పందించలేదు


రేవంత్ సర్కార్ పై రాజకీయ పోరాటానికి సిద్దమవుతున్నారు

ఈనెల 11న తెలంగాణ భవన్‌లో పార్టీ శ్రేణులతో కేసీఆర్ సమావేశం

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కేసీఆర్

హైదరాబాద్ : మాజీ ముఖ్యమంత్రి కీలక నిర్ణయం తీసుకున్నారు. కొంత కాలంగా రాజకీయంగా కేసీఆర్ మౌనం పాటిస్తున్నారు. తాజా వరదల పైన కేసీఆర్ స్పందించలేదు. కవిత అరెస్ట్ తరువాత కేసీఆర్

## చంద్రబాబు ఆశలపై వరద 'గండి' ..!



ఈ నెల 1నాటిని ముఖ్యమంత్రిగా చంద్ర బాబు తొలిసారి ప్రమాణ స్వీకారం చేసి 30 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో హైదరాబాద్‌లో నూ పెద్ద ఎత్తున కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. బాలయ్య పంక్షన్‌లోనే దీనిని నిర్వహించాలని భావించారు. దీనికి అదనంగా కూడా.. కూటమి పార్టీల నేతలు .. కార్యక్రమాలకు ప్లాన్ చేశారు. కానీ, అదే రోజు.. వరద చుట్టుముట్టడంతో.. చంద్రబాబు పంక్షన్లు మానేసి వరద బురదలో ప్రజలను కలుసుకోవాల్సి వచ్చింది.

సీఎం చంద్రబా బులో సంతోషం లేకుండా పోయింది

రాష్ట్రం ఎదుర్కొంటున్న వరుస విపత్తులతో 100 రోజుల పండుగను నిర్వహించలేని పరిస్థితి


చంద్రబాబు పంక్షన్లు మానేసి వరద బురదలో ప్రజలను కలుసుకోవాల్సి వచ్చింది

ఎకరాల్లో సాధారణ పంటలు, 18,424 ఎకరాల్లో ఉద్యాన పంటలకు నష్టం జరిగింది

60 వేల కోళ్లు, 222 పశు వులు చనిపోయాయి

అమరావతి : సీఎం చంద్రబాబు ఆశలపై కృష్ణానది సహా బుడమేరు సృష్టించిన వరదలు గండి కొట్టాయి. ఈ వరదల కారణంగా.. సీఎం చంద్రబా బులో సంతోషం లేకుండా పోయింది. దీంతో ఆయన పెట్టుకున్న ఆశలు నెరవేరేలా కనిపించడం లేదు. వాస్తవానికి కూటమి సర్కారు ఏర్పడి... ఈ నెల 20కి 100 రోజులు పూర్తి అవుతున్నాయి. ఈ నేపథ్యంలో చంద్రబాబు అంగరంగ వైభవంగా కార్యక్ర మాలు చేపట్టాలని నిర్ణయించారు. అమరావతిలోనూ.. పోలవరంలోనూ.. నిర్మాణాలు చేపట్టే కార్యక్రమానికి

## ఈ దుర్మార్గానికి నువ్వు కారణం కాదా జగన్?: దేవినేని ఉమా



- విజయవాడపై బుడమేరు పంజా
- వరద ముంపునకు గురైన లక్షలాది మంది ప్రజలు
- జగన్ మొసలి కన్నీరు కార్చడానికి వచ్చాడన్న దేవినేని ఉమా
- జగన్ విషం చిమ్మేందుకే వచ్చాడంటూ విమర్శలు

అమరావతి : టీడీపీ సీనియర్ నేత దేవినేని ఉమా ఇవాళ టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, మాజీ సీఎం జగన్ పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దెయ్యాలు వేదాలు వల్లించినట్టు జగన్ రెడ్డి

## రాష్ట్రానికి హెూం మంత్రి లేకపోవడం వల్లే జైనూర్ లాంటి ఘటనలు



- పూర్తి స్థాయి హెూం మంత్రి లేకుండానే తొమ్మిది నెలలుగా రాష్ట్రాన్ని నడపడం వల్లనే తరచూ ఇటువంటి శాంతిభద్రతల సమస్యలు
- అక్కడ జరిగిన హింసాత్మక చర్యల్లో అనేక ఆస్తుల విధ్వంసం జరగడం దురదృష్టకరం
- బాధిత మహిళకు కేవలం లక్ష రూపాయల "పరిహారం" ఇచ్చి చేతులు దులుపుకోవాకున్న రాష్ట్ర ప్రభుత్వం

హైదరాబాద్ : తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. రాష్ట్రానికి పూర్తిస్థాయి

## అరవింద్ కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌పై తీర్పును రిజర్వ్ చేసిన సుప్రీంకోర్టు...

ఢిల్లీ: ఢిల్లీ మద్యం పాలసీకి సంబంధించి సీబీఐ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీర్పును నిరజర్వ్ చేసింది. కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌ను జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ధర్మాసనం గురువారం సుధీర్ఘంగా విచారించింది. కేజ్రీవాల్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. లిక్కర్ పాలసీ కేసులో సీబీఐ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌లో అసలు కేజ్రీవాల్ పేరు లేదని సింఘ్వీ వాదించారు. ఇటీవల కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ సీఎం సమాజానికి ప్రమాదకరమేమి కాదని సుప్రీంకోర్టు పేర్కొందని, బెయిల్‌పై విడుదల చేయాలని రెండుసార్లు సుప్రీంకోర్టు, ఒకసారి ట్రయల్ కోర్టు ఆదేశించాయని ధర్మాసనానికి తెలిపారు. ఒకసారి ఎన్నికల ప్రచారం కోసం సుప్రీంకోర్టు కేజ్రీవాల్‌ను బెయిల్‌పై విడుదల చేసిందని, మరోసారి ఈడీ కేసులో బెయిల్ లభించిందని చెప్పారు. కేజ్రీవాల్ రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్నారని.. సమాజానికి ప్రమాదం లేదని వాదించారు. రెండేళ్లుగా సీబీఐ ఆయనను అరెస్టు చేయలేదని.. అయితే, జూన్ 26న మాత్రమే అరెస్టు చేశారని ఆరోపించారు. కేజ్రీవాల్ అరెస్ట్ ఒకరకంగా ఇన్సురెన్స్ అరెస్ట్ అని ఆరోపించారు. సీబీఐ తరపున అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనలు వినిపించారు. కేజ్రీవాల్‌కు బెయిల్ ఇవ్వడాన్ని వ్యతిరేకించారు. బెయిల్ కోసం మొదట ట్రయల్ కోర్టుకు వెళ్లాలని.. నేరుగా సుప్రీంకోర్టులో అప్పీల్ చేయడంపై అభ్యంతరం తెలిపారు. సీఎం ప్రత్యేకమైన వ్యక్తి అని.. అందుకు భిన్నమైన పద్ధతిని అవలంభిస్తున్నట్లు కనిపిస్తోందని ఏసీజీ పేర్కొన్నారు. అరవింద్ కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. సీబీఐ అరెస్టును సవాల్ చేయడంతో పాటు రెండో పిటిషన్‌లో బెయిల్ కోసం అప్పీల్ చేశారు. ఇంతకు ముందు ఆగస్టు 5న ఢిల్లీ హైకోర్టు కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించింది. ట్రయల్ కోర్టుకు వెళ్లాల్సిందిగా కోరింది. హైకోర్టులో కేజ్రీవాల్ బెయిల్‌ను వ్యతిరేకిస్తూ బెయిల్‌పై బయటకు వస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని వాదించింది.

## బంగాళాఖాతంలో అల్పపీడనం.. ఇక తెలంగాణలో ఐదురోజులు భారీ వానలే..!

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చ రిం చింది. నిన్నటి ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఇవాళ వాయువ్య బంగాళాఖాతం, ఉత్తరాంధ్ర %-% దక్షిణ ఒడిశా తీర ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడిందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. దానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తులో ఉందని.. ఎత్తుకు వెళ్లే కొలది నైరుతిదిశగా వంగి ఉందని.. రాబోయే రెండురోజుల్లో ఉత్తర దిశగా వైపు కదులుతుందని తెలిపింది. ఇక రుతుపవన ద్రోణి సూరత్‌గఢ్, రోహ్‌తక్, ఒరై, మండ్లా మీదుగా వాయువ్య బంగాళాఖాతం, ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా తీరంలోని అల్పపీడన కేంద్రం నుంచి ప్రయాణిస్తూ ఆగ్నేయ దిశగా తూర్పు మధ్య బంగాళాఖాతం వరకు విస్తరించి ఉందని తెలిపింది. తెలంగాణలో గురువారం నుంచి ఈ నెల 9 వరకు భారీ వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. గురువారం ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. శుక్రవారం ఆదిలాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది. ఆసిఫాబాద్, నిర్మల్,నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, హైదరాబాద్, భువనగిరి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. అలాగే, ఈ నెల 9 వరకు పలు జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడుతాయని హెచ్చరించింది.

## రేవంత్ రెడ్డి సర్కార్ కు బిగ్ రిలీఫ్.. జీవో 33ను సమర్థించిన హైకోర్టు

హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ప్రవేశాల కోసం జారీ చేసిన జీవో 33 విషయంలో తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో ఊరట లభించింది. ఎంబీబీఎస్ అడ్మిషన్లకు సంబంధించిన జీవో 33ను హైకోర్టు సమర్థించింది. పిటిషనర్ల స్థానికతను నిర్ధారించుకున్నాకే వారి దరఖాస్తులను పరిగణలోకి తీసుకోవాలని సూచించింది. ఈ మేరకు విద్యార్థుల స్థానికత(జీవో 33)పై దాఖలైన పిటిషన్ పై హైకోర్టు గురువారం తీర్పు వెలువరించింది. పిటిషన్ దాఖలు చేసిన విద్యార్థులు తెలంగాణ శాశ్వత నివాసులేనా కాదా అన్నది పరిశీలించాలని హైకోర్టు సూచించింది. ఇందుకోసం ప్రస్తుతం మార్గదర్శకాలు లేనందున కొత్తగా రూపొందించుకుని వాటిని పాటించాలని కాళోజీ వర్సిటీకి హైకోర్టు ఆదేశించింది. స్థానికత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో పాటించాలని కాళోజీ వర్సిటీకి హైకోర్టు ఆదేశించింది. స్థానికత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం 33ని సవాలు చేస్తూ పలువురు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రభుత్వం తీసుకువచ్చిన సవరణ వల్ల తెలంగాణ విద్యార్థులకు నష్టం వాటిల్లుతుందని, ఇతర ఎవరైనా తెలంగాణలో ఇంటర్, దానికి ముందు రెండేళ్లు తెలంగాణలో చదివితే వారకి స్థానిక కోటా వర్తింపజేయండ అన్యాయమని పేర్కొన్నారు. ఈ నిర్ణయం వల్ల తెలంగాణలో పుట్టి పెరిగిన వారికి నష్టం కలుగుతుందని వాదించారు. వాదనలు విన్న న్యాయస్థానం ప్రభుత్వం జారీ చేసిన జీవోను సమర్థించింది.

## రాష్టానికి హెూం మంత్రి లేకపోవడం వల్లే జైనూర్ లాంటి ఘటనలు

మొదటి పేజి తరువాయి

హెూం మంత్రి లేకపోవడం వల్లే శాంతి భద్రతల సమస్యలు తలెత్తుతున్నాయని, జైనూర్ లాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు జైనూర్ ఘటనపై కేటీఆర్ ట్వీట్ చేశారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలో ఒక ఆదివాసీ మహిళపై జరిగిన అత్యాచారయత్నం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. అక్కడ జరిగిన హింసాత్మక చర్యల్లో అనేక ఆస్తుల విధ్వంసం జరగడం దురదృష్టకరం. బాధిత మహిళకు కేవలం లక్ష రూపాయల పరిహారం ఇచ్చి చేతులు దులుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించడం దుర్మార్గం. ఉద్రిక్తతలు పెచ్చరిల్లుతున్నాయని ముందస్తు సమాచారం ఉన్నా వాటిని నివారించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది అని కేటీఆర్ మండిపడ్డారు. జైనూర్‌లో తక్షణమే శాంతి నెలకొనేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. బాధిత మహిళకు మెరుగైన వైద్యం అందించి, నిందితుడికి కఠిన శిక్ష పడేలా చూడాలి. అల్లర్లలో ఇళ్లు, షాపులు కోల్పోయినవారికి సాయంగా నిలవాలి. పూర్తి స్థాయి హెూం మంత్రి లేకుండానే తొమ్మిది నెలలుగా రాష్ట్రాన్ని నడపడం వల్లనే తరచూ ఇటువంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలో ఒక ఆదివాసీ మహిళపై జరిగిన అత్యాచారయత్నం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. అక్కడ జరిగిన హింసాత్మక చర్యల్లో అనేక ఆస్తుల విధ్వంసం జరగడం దురదృష్టకరం. బాధిత మహిళకు కేవలం లక్ష రూపాయల “పరిహారం” ఇచ్చి చేతులు దులుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం..

## ఈ దుర్మార్గానికి నువ్వు కారణం కాదా జగన్?... దేవినేని ఉమా

మొదటి పేజి తరువాయి

మొసలి కన్నీరు కార్చడానికి విజయవాడ నగరంలో పట్టుమని కొన్ని నిమిషాలు ఓదార్పు కార్యక్రమం చేశాడని పేర్కొన్నారు. పనిచేసే ప్రభుత్వం మీద విషం చిమ్మేందుకు కుట్రలు, కుతంత్రాలతో, నీచపు బుద్ధితో వచ్చాడని విమర్శించారు. గత ఐదేళ్లలో అన్ని వ్యవస్థలను నాశనం చేశారని మండిపడ్డారు. బుడమేరు డైవర్షన్ కాలువ నుంచి 37,555 క్యూసెక్కుల వరద ప్రవాహాన్ని కృష్ణా నదికి తరలించడానికి రూ.464 కోట్లతో చంద్రబాబు టెండర్లు పిలిపించారని, పనులు మొదలు పెట్టారని, దాదాపు రూ.150 కోట్ల వరకు ఖర్చు పెట్టారని దేవినేని ఉమా వెల్లడించారు. కానీ, ఐదేళ్ల వైసీపీ పాలనలో పనులు నిలుపుదల చేసి, ఇవాళ వరదలకు కారణమయ్యారు... ఈ దుర్మార్గానికి నువ్వు (జగన్) కారణం కాదా? అంటూ నిలదీశారు. చంద్రబాబు పాలనలో ఐదేళ్లలో రూ.68 వేల కోట్లు ఖర్చు పెడితే, జగన్ పాలనలో రూ.32 వేల కోట్లు ఖర్చు పెట్టారు... బుడమేరు కాలువ పనులను ఎందుకు నిలుపుదల చేశావ్? అని ప్రశ్నించారు. ఇవాళ ఈ లక్షలాది మంది వరద బాధితులకు సమాధానం చెప్పు అని డిమాండ్ చేశారు. ఇంత నష్టం జరిగింది నీ తప్పుడు నిర్ణయాల వల్లే కాదా? నీ అహంకార పూరిత నిర్ణయాల వల్లే కాదా? నీ మూర?పు నిర్ణయాల వల్లే కాదా? నీ రివర్స్ టెండరింగ్ ల వల్లే కాదా? ప్రజలు ఏం పాపం చేశారని జరిగే పనులను ఆపేశావ్? అంటూ ధ్వజమెత్తారు. చంద్రబాబు మీద కేసు పెట్టండి, దేవినేని ఉమా మీద కేసు పెట్టండి అంటూ ఆ పనులు చేసే ఏజెన్సీలపై ఒత్తిడి తీసుకువచ్చే వారని ఉమా ఆరోపించారు. “బుడమేరు ఆక్రమణల కారణంగా వరద బీభత్సం సృష్టిస్తే... మొన్న వచ్చి పైశాచిక ఆనందం పొందేందుకు బురద చల్లుతావా? మళ్లీ నిన్న వచ్చి బురద చల్లావు... సిగ్గుందా నీకు? విజయవాడ కరకట్ట గోడలు నువ్వు నిర్మాణం చేశావా? చంద్రబాబు ప్రభుత్వం నాడు 2.3 కిలోమీటర్ల మేర కరకట్ట గోడ నిర్మించింది. వందల కోట్లతో ఆ నిర్మాణం చేపట్టాం. మీ ప్రభుత్వం రాగానే ఆ పనులు ఆపేశావు... టీడీపీ నేతలు ధర్నాలు చేస్తే మళ్లీ పనులు ప్రారంభించావు. విజయవాడలో రిటైనింగ్ వాల్ నేను కట్టానని ముద్దులు పెట్టించుకుంటావా? ఆ గోడ దగ్గర తైతక్కలాడతావా? గత ప్రభుత్వాలు రిటైనింగ్ వాల్ గురించి పట్టించుకోకపోతే చంద్రబాబు శ్రీకారం చుట్టారు. కానీ నువ్వు... అంతా నేనే కట్టానంటూ సొల్లు కబుర్లు చెబుతావా?” అంటూ ఉమా నిప్పులు చెరిగారు. ఇక, ప్రభుత్వ సహాయక చర్యల గురించి చెబుతూ... స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబే జిల్లా కలెక్టరేట్ లో బస చేసి యంత్రాంగాన్ని పరుగులు తీయిస్తున్నారని ఉమా వివరించారు. జేసీబీ పైనే 22 కిలోమీటర్లు ప్రయాణం చేసి బాధితులకు ధైర్యం చెప్పారని వెల్లడించారు. పిల్లలకు పాలు దగ్గర్నుంచి, ప్రతి ఒక్కరికీ భోజన సదుపాయం వరకు... బుడమేర ముంపు బాధితులకు సాయం చేయడానికి ముఖ్యమంత్రి సహా అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు రంగంలోకి దిగారని ఉమా తెలిపారు.

# చంద్రబాబు ఆశలపై వరద ‘గండి’ .. !

మొదటి పేజి తరువాయి



ఆరోజే ముహూర్తం కూడా నిర్ణయించుకున్నారు. దీనికి ప్రధాని నరేంద్ర మోడీని కూడా ఆహ్వానించాలని నిర్ణయించారు. అయితే.. రాష్ట్రం ఎదుర్కొంటున్న వరుస విపత్తులతో 100 రోజుల పండుగను నిర్వహించలేని పరిస్థితి ఏర్పడింది. అంతేకాదు.. ఈ నెల 1నాటిని ముఖ్యమంత్రిగా చంద్రబాబు తొలిసారి ప్రమాణ స్వీకారం చేసి 30 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో హైదరాబాద్‌లో నూ పెద్ద ఎత్తున కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. బాలయ్య పంక్షన్‌లోనే దీనిని నిర్వహించాలని భావించారు. దీనికి అదనంగా కూడా.. కూటమి పార్టీల నేతలు .. కార్యక్రమాలకు ప్లాన్ చేశారు. కానీ, అదే రోజు.. వరద చుట్టుముట్టడంతో.. చంద్రబాబు పంక్షన్లు మానేసి వరద బురదలో ప్రజలను కలుసుకోవాల్సి వచ్చింది. ఇక, ఇప్పుడు 100 రోజుల కూటమి సర్కారు వేడుకను కూడా.. నిర్వహించే పరిస్థితి లేదని తెలుస్తోంది. ఇక, కూటమి సర్కారు వచ్చిన తర్వాత.. వరుసగా విపత్తులు చోటు చేసుకుంటున్నాయి. భారీ వర్షాలతో కర్నూలు ఇబ్బంది పడినప్పుడు.. చంద్రబాబు అక్కడ పర్యటించారు. ఆ తర్వాత.. వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో తొలి రెండు నెలలు కూడా.. రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ వర్సెస్ టీడీపీ మధ్య జరిగిన దాడులు.. హత్యలు సర్కారుకు తలనొప్పిగా మారాయి. ఆ తర్వాత.. మదన పల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైళ్లు దహనం కావడం.. దీని నుంచి బయటకు వస్తే.. పోలవరం ఫైళ్లు దహనం కావడం వంటివి వరుసగా చోటు చేసుకున్నాయి. ఇక, ఇటీవల అనకాపల్లి ఫార్మా సెజ్‌లో చోటు చేసుకున్న దారుణంలో 10 మందికిపైగా కార్మికులు మృతి చెందారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఇక, తాజాగా వరదల కారణంగా.. అధికారిక లెక్కల ప్రకారమే 24 మంది మృతి చెందారు. లక్షల సంఖ్యలో ప్రజలు నిరాశ్రయలయ్యారు. 1,69,370 ఎకరాల్లో సాధారణ పంటలు, 18,424 ఎకరాల్లో ఉద్యాన పంటలకు నష్టం జరిగింది. 60 వేల కోళ్లు, 222 పశువులు చనిపోయాయి. రాష్ట్ర వ్యాప్తంగా 3,973 కిలోమీటర్ల మేర రోడ్లు, 22 విద్యుత్ సబ్ స్టేషన్లు దెబ్బతిన్నాయి. వీటి నుంచి కోలుకుని పరిస్థితిని చక్కదిద్దేందుకు ఎంత లేదన్నా.. నెల రోజుల సమయం పడుతుంది. సో మొత్తానికి చంద్రబాబు 100 రోజుల పండుగపైనా వరద గండికొట్టినట్టయింది.

## ఏఐ హబ్ గా తెలంగాణా.. గ్లోబల్ ఏఐ సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి విజన్!

మొదటి పేజి తరువాయి



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఈ సదస్సును లాంచనంగా ప్రారంభించారు .

తెలంగాణాలో ఏఐ డెవలప్మెంట్ కు 25 అంశాలతో రోడ్ మ్యాప్

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, కృత్రిమ మేధా పరిజ్ఞానాన్ని ఉపయోగించటానికి, పరిశోధనలను ప్రత్సహించటానికి, ఏఐ పర్యావరణాన్ని ఏర్పాటు చేయటానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ భాగస్వాములతో కలసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఏఐ సిటీ లోగోను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. తెలంగాణాలో ఏఐ డెవలప్మెంట్ కు 25 అంశాలతో రోడ్ మ్యాప్ ను రిలీజ్ చేశారు సీఎం రేవంత్ రెడ్డి.

ఏఐ పై సీఎం రేవంత్ రెడ్డి విజన్

తెలంగాణా ప్రగతిలో ఏఐ కూడా భాగస్వామ్యం అవుతుందని ఈ మేరకు అనేక అంశాలపై తన విజన్ ను తెలియజేశారు. వచ్చే 5 ఏళ్ళలో కోటి మందికి ఏఐ సేవలు అందించనున్నట్లు తెలియజేశారు. విద్యా, వ్యవసాయం, ఆరోగ్యం, పరిశ్రమల వంటి రంగాలలో ఉత్పాదకతను మెరుగు పరిచే ఏఐ గురించిన పరిజానాలు, వివిధ రంగాలపై ఏఐ ప్రభావం వంటి పలు అంశాలను ఈ సదస్సులో లోతుగా చర్చిస్తున్నారు.

రాష్ట్రం ఒక ట్రిలియన్ ఆర్థిక శక్తిగా ఎదగటానికి ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్: మంత్రి శ్రీధర్ బాబు

అంతకు ముందు రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, కృత్రిమ మేధ ఉపయోగానికి, ఏఐ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ప్రజాస్వామ్య పద్దతులకు కట్టుబడి ఉంటూనే, ఏఐ వినియోగంపై కచ్చితమైన నియంత్రణలు అమలు చేయాలని భావిస్తున్నట్లు, సంబంధిత సంస్థలతో కలసి పనిచేస్తున్నట్లు చెప్పారు. నిరంతర ఆర్థిక అభివృద్ధికోసం ఏఐను వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు. రానున్న సంవత్సరాలలో రాష్ట్రం ఒక ట్రిలియన్ ఆర్థిక శక్తిగా ఎదగాలని కృషిచేస్తున్నట్లు పేర్కొన్నారు.

పలు ఏఐ సంస్థలతో భాగస్వామ్య ఒప్పందాలు చేసుకున్న తెలంగాణా సర్కార్

రాష్ట్రాన్ని ఏఐ బేస్డ్ పవర్ గా తీర్చిదిద్దనున్నట్లు, హైదరాబానట్ట్‌లో ఏఐ సిటీ ఉత్తమ పరిశోధనా, సృజనాత్మక ప్రోత్సాహకంగా పని చేస్తుందనీ మంత్రి చెప్పారు. ఏఐ సిటీలో ఏఐ స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్ ను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ప్రతి డిపార్ట్ మెంటులో ఒక ఏఐ ఏజెంటు ను నియమించటం చేస్తామన్నారు. పాఠశాల విద్యలో ఏఐ ను ప్రవేశపెట్టటం కూడా రోడ్ మ్యాప్ లో భాగమన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పలు ఏఐ సంస్థలతో భాగస్వామ్య ఒప్పందాలు కూడా కుదుర్చుకుంది.

## ఉక్రెయిన్‌తో చర్చలకు ఒకే అన్న పుతిన్.. మధ్యవర్తులుగా భారత్, చైనా, బ్రెజిల్

మొదటి పేజి తరువాయి

ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు కూడా తీవ్రంగా కృషి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా రష్యా అధ్యక్షుడు పుతిన్ కీలక ప్రకటన చేశారు. ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని ముగించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. రెండు వర్గాల మధ్య చర్చలకు భారతదేశం, చైనా, బ్రెజిల్ మధ్యవర్తిత్వం వహించవచ్చని ఆయన అన్నారు. రష్యాలోని వ్లాడివోస్టాక్ నగరంలో జరిగిన ఈస్టర్న్ ఎకనామిక్ ఫోరమ్‌లో జరిగిన ప్రశ్నోత్తరాల సెషన్‌లో పుతిన్ మాట్లాడుతూ, ఉక్రెయిన్‌తో శాంతి చర్చలను తాము ఎప్పుడు నిరాకరించలేదు. అయితే ఇస్తాంబుల్ ఒప్పందం ఆధారంగా జరగాలని అన్నారు. ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉక్రెయిన్ పయిన్ ర్యటన నుంచి తిరిగి వచ్చిన తర్వాత రష్యా అధ్యక్షుడి నుంచి శాంతి చర్చలకు అనుకూలంగా ఉన్నట్లు ప్రకటన వెలువడటం గమనార్హం. గతంలో చర్చల ఆలోచనకు సిద్ధంగా లేని పుతిన్ ఇప్పుడు యుద్ధానికి ముగింపు పలుకుతానని పేర్కొనడంతో ప్రపంచ దేశాల నాయకులు కూడా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రష్యాలోని కుర్స్క్ ప్రాంతంలో ఉక్రెయిన్ వేలాది మంది సైనికులతో దాడి చేసి దానిని స్వాధీనం చేసుకున్నప్పుడు కూడా చర్చల ఆలోచనను తిరస్కరించిన పుతిన్ తాజాగా ఉక్రెయిన్‌తో చర్చలకు సిద్ధంగా ఉన్నట్లు తెలపడం గమనార్హం.

## ఏపీ పింఛన్ల పంపిణీలో అక్టోబర్ నుండి కొత్త విధానం!!

మొదటి పేజి తరువాయి

ఏపీ రాష్ట్ర ప్రజల పింఛన్ల పంపిణీల అవకతవకలను నివారించే క్రమంలో తాజా నిర్ణయం తీసుకున్న ఏపీ ప్రభుత్వం కొత్త విధానంలో పింఛన్లు అందించడానికి రంగం సిద్ధం చేస్తుంది. ఏపీలో సీఎం చంద్రబాబు ప్రభుత్వం రాష్ట్రంలో పింఛన్ పంపిణీల విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా లబ్ధిదారులకు నేరుగా చేరేలా పలు కీలక నిర్ణయాలు తీసుకుంటుంది.

పించన్ల పంపిణీలో అవకతవకలకు చెక్ పెట్టేలా

ఈ క్రమంలోనే తాజాగా మరొక సంచలన నిర్ణయం తీసుకున్న ఏపీ ప్రభుత్వం పింఛన్ల పంపిణీలో అవకతవకలు జరగకుండా ఉండేందుకు ఎల్ 1ఆర్డీ రిజిస్టర్డ్ వేలిముద్ర స్కానర్ లను కొనుగోలు చేసేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు గ్రామ, వార్డు సచివాలయాల శాఖకు రాష్ట్ర ప్రభుత్వం 53.70 కోట్ల రూపాయలను కేటాయించింది.

డివైజ్ ల కొనుగోలుకు టెండర్ల ఆహ్వానం

యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆధునిక ఎల్ 1 ఆర్డీ డివైజ్ లను తక్షణం కొనుగోలు చేసుకోవాలని సూచించడంతో ఏపీ ప్రభుత్వం కూడా ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ ద్వారా డివైజ్ ల కొనుగోలుకు టెండర్లను ఆహ్వానించి నెలాఖరులోగా వాటిని సేకరించాలని చంద్రబాబు సర్కార్ నిర్ణయించింది.

అక్టోబర్ నుంచి ఎల్ 1 ఆర్డి డివైజ్ లతో పెన్షన్లు

ఎల్ 1 ఆర్డి తో పాటు, 1.3 లక్షల స్కానర్ లను ఈ మేరకు కొనుగోలు చేయనున్నారు. అక్టోబర్ నుంచి ఎల్ 1 ఆర్డి డివైజ్ లు ఉపయోగించి పెన్షన్లు పంపిణీ చేయనున్నట్టు సమాచారం. అయితే అక్టోబర్ నుంచి ఈ డివైజ్ ల ద్వారా పెన్షన్ల పంపిణీ జరుగుతుందా అన్నదానిపైన త్వరలోనే స్పష్టత రానుంది.

ఈ విధానం సత్ఫలితాలను ఇస్తుందా ?

పెన్షన్ల పంపిణీలో జరుగుతున్న అవకతవకలను నివారించి పారదర్శకంగా పెన్షన్లు పంపిణీ చేసేందుకు ఈ విధానాన్ని త్వరలోనే ప్రారంభించనుంది ఏపీ సర్కార్. గత ప్రభుత్వ హయాంలో పెన్షన్ల పంపిణీలోనూ అవకతవకలు జరిగాయని భావించిన సర్కార్ తాజా విధానంతో పారదర్శక పెన్షన్ విధానాన్ని తీసుకురానుందని సమాచారం. మరి ఈ డివైజ్ లు వచ్చిన తర్వాత పించన్ల పంపిణీ ఎలా జరుగుతుందో చూడాల్సిందే.

## రాష్ట్రంలో 27,862 విద్యాసంస్థలకు ఉచిత విద్యుత్ సరఫరా: భట్టివిక్రమార్క

మొదటి పేజి తరువాయి

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... గురువులకు తమ ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తెలంగాణలో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు, వరదల కారణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరుకాలేకపోయారని తెలిపారు. మన విద్యావ్యవస్థ ప్రస్తుత కంపెనీల అవసరాలకు అనుగుణంగా లేదన్నారు. మన విద్యావ్యవస్థ ఇంకా మారాల్సి ఉందని పేర్కొన్నారు. అందుకే స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని తాము నిర్ణయించుకున్నామన్నారు. రాష్ట్రంలోని ఐటీఐలను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా మారుస్తున్నట్లు తెలిపారు. మన విద్యార్థులు అంతర్జాతీయంగా పోటీపడేలా తీర్చిదిద్దాలని భావిస్తున్నామన్నారు. అదృష్టం కొద్దీ మన రాష్ట్రంలో ఆదర్శమైన గురువులు ఉన్నట్లు చెప్పారు. ప్రభుత్వ నిర్ణయాలను వారు చాలా చక్కగా అమలు చేస్తున్నారని కితాబునిచ్చారు. ఇంగ్లీష్ మీడియంను పైలట్ ప్రాజెక్టుగా అమలు చేసినప్పుడు ఎంతో సహకరించారని గుర్తు చేసుకున్నారు. గురువులు ఎంతో గొప్పవాళ్లైతే సమాజం కూడా అంతే గొప్పగా మారుతుందన్నారు.

## సీఎం రేవంత్ పై కేసీఆర్ గురి - అనూహ్య నిర్ణయం..!!

మొదటి పేజి తరువాయి

రాజకీయంగా స్తబ్దుగా ఉన్నారు. ఇక, ఇప్పుడు తిరిగి యాక్టివ్ కావాలని నిర్ణయించారు. రేవంత్ సర్కార్ పై రాజకీయ పోరాటానికి సిద్ధమవుతున్నారు. ఇక పార్టీ..ప్రజల్లోనే ఉండాలని డిసైడ్ అయ్యారు. అందులో భాగంగా ఈ నెల 11న పార్టీ కీలక సమావేశం ఏర్పాటు చేసారు.

కేసీఆర్ కార్యాచరణ

మాజీ సీఎం కేసీఆర్ రాజకీయంగా కొత్త కార్యాచరణతో సిద్దం అవుతున్నారు. ఈనెల 11న తెలంగాణ భవన్‌లో పార్టీ శ్రేణులతో కేసీఆర్ సమావేశం కానున్నారు. పార్టీ ముఖ్యనేతలందరూ హాజరు కావాలని ఇప్పటికే నేతలకు సందేశాలు వెళ్లాయి. తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సమస్యలపై... ఈ సమావేశంలో ప్రధానంగా రైతుల సమస్యలు, కాంగ్రెస్ ఇచ్చిన హామీలు, వాటిని అమలు చేయడంలో విఫలమవ్వడం తదితర అంశాలను ప్రజల్లోకి ఏవిధంగా తీసుకువెళ్లాలన్న దానిపై కేసీఆర్ నేతలతో చర్చించనున్నారు.

పార్టీ నేతలతో భేటీ

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కేసీఆర్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. రాజకీయంగా ప్రభుత్వం పైన పోరాటంతో పాటుగా ప్రజల్లోనే ఉండేలా కేసీఆర్ కార్యాచరణ సిద్దం చేస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారం తరువాత కేసీఆర్ ప్రజల్లోకి రాలేదు. ప్రస్తుతం రాష్ట్రంలో చర్చనీయాంశాలుగా మారిన రుణమాఫీ, రైతు భరోసా, హైడ్రా, జీవో నెంబర్ 46, పెన్షన్లు ఇలా రకరకాల సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ ఎలా ముందుకు వెళ్లాలనేది కేసీఆర్ ఈ సమావేశంలో దిశా నిర్దేశం చేయనున్నారు. ఇక పూర్తి స్థాయిలో పార్టీ పైన దృష్టి పెట్టాలని కేసీఆర్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

ప్రజల్లోకి కేసీఆర్

రైతుల సమస్యలపై జిల్లాల పర్యటనలు చేయాలని కేసీఆర్ ప్లాన్ చేస్తున్నారు. ఈ నెల 11న సమావేశంలో దీనికి సంబంధించి ముహూర్తం ఖరారు చేయనున్నారు. రైతులు, మహిళలు, మేధావులతో సమావేశాల ఏర్పాటుకు నిర్ణయించారు. కొద్ది రోజుల్లో స్థానిక పంచాయతీ ఎన్నికలు రానున్నాయి. దీంతో, పార్టీ శ్రేణుల్లో జోష్ నింపటంతో పాటుగా ప్రతిపక్ష పాత్రలో మరింత యాక్టివ్ కావాలని డిసైడ్ అయ్యారు. కేసీఆర్ పార్టీ పరంగా ఎలాంటి ప్రణాళికలతో ముందుకు వెళ్లాలో ఈ నెల 11న జరిగే పార్టీ సమావేశంలో స్పష్టత ఇవ్వనున్నారు.

# వలంటీర్లకు ఓకే..చంద్రబాబు పెద్ద మార్పు..!

మొదటి పేజి తరువాయి

వారంతా కార్యకర్తలేనని.. పేర్కొంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. అనంతరం.. వారిని ఎన్నికల సంఘం ఎన్నికల విధులకు దూరం పెట్టింది. తర్వాత.. కూటమి సర్కారు వచ్చిం ది. దీంతో వారికి అవకాశం ఇస్తారని.. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు వేతనం ఇస్తారని భావించారు. ఎన్నికలకుముందు..వలంటీర్లను తీసేయబోమని.. వారికి వేతనాలను రూ.5 వేలు కాదు.. రూ.10వేలకు పెంచి ఇస్తామని చంద్ర బాబు ప్రకటించారు. దీని ప్రకారం.. తమకు న్యాయం చేయాలని.. కొన్నాళ్లుగా వలంటీర్లు కోరుతున్నారు. అయితే.. ప్రభుత్వం మాత్రం వారి విషయాన్ని పక్కన పెడుతూ వచ్చింది. ఇంతలోనే ప్రతి నెలా 1న పింఛన్ల పంపిణీకి కూడా.. వారిని వినియోగించ లేదు. వార్డు, గ్రామ సచివాలయాల సిబ్బందితోనే వాటిని పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే.. ఇప్పుడు వలంటీర్ల సేవలకు చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వరదలు, విపత్తుల కారణంగా.. ప్రజల వివరాలు తెలుసుకునేందుకు సరైన యంత్రాగం లేకపోవడమే. అంతేకాదు.. స్థానికంగా ప్రజల వివరాలు తెలిసిన వారు ఎవరైనా ఉంటే వారు వలంటీర్లే. అధికారులు ఆయా వివరాలు తెలుసుకోవాలం టే.. వారం రోజుల సమయం పడుతుంది. అందుకే వ్యూహాత్మకంగా చంద్రబాబు వలంటీర్లను తీసేసుకున్నారు. కృష్ణా, గుంటూరు, ఏలూరు జిల్లాల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో బుధవారం నుంచి వలంటీర్ల సేవలు అందుబాటులోకి వచ్చాయి. వీరిలో సగం మందిని ఆహార పొట్లాల పంపిణీకి, తయారీకి వినియోగించుకుంటున్నారు. మరికొందరిని ఎన్యూమరేషన్ లెక్కల కోసం వినియోగించాలని నిర్ణయించారు. దీంతో బుధవారమే కలెక్టర్లు ఈ మేరకు వలంటీర్లను పిలిచి.. వారికి సేవలు అందించారు. అయితే.. ఇక్కడో కొత్త వివాదం తెరమీదికి వచ్చింది. వలంటీర్లలో ఎన్నికలకు ముందు రాజీనామాలు చేయని వారిని మాత్రమే ప్రస్తుతం విధుల్లోకి తీసుకుంటున్నారు. ఎన్నికలకు ముందు వైసీపీ నాయకుల ఒత్తిడికి తలొగ్గిన వారిని.. రాజీనామాలు చేసిన వారిని మాత్రం పక్కన పెడుతున్నారు. దీంతో వారు ఆందోళనకు దిగుతున్నారు. కాగా.. ప్రస్తుతం విధుల్లోకి తీసుకున్న వలంటీర్లకు సంబంధించి ఎక్కడా ప్రభుత్వం ప్రకటన చేయకపోవడం గమనార్హం.

# సూరవేడు గ్రామంలో భారీగా వరద నీరు

## భయాందోళనలో గ్రామస్తులు



వెంకటాపురం మండలం, (శుభోదయం న్యూస్): ములుగు జిల్లా నుగూర్ వెంకటాపురం మండలం సూరవేడు గ్రామంలో చతిస్గడ్ వైపు నుండి గుట్టలో నుండి భారీగా వరద నీరు వచ్చింది. వరద నీరు రోడ్డు మీద నుండి ఇండ్లకు వచ్చే అవకాశం ఉందని గ్రామ ప్రజలు ఆందోళన పడుతున్నారు. ఈ మేరకు సూరవేడు గ్రామ ప్రజల దగ్గరకు మండల రెవెన్యూ తాసిల్దారు చేరుకొని ఎంక్వయిరీ చేయడం జరిగింది. ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ ఎంపీఓ హనుమంతరావు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు అందరూ పాల్గొన్నారు.

# శుక్రవారం సాయంత్రానికల్లా బాధితుల అకౌంట్లలోకి రూ. 10వేలు

## ఖమ్మం రూరల్ మండల పర్యటనలో మంత్రి పొంగులేటి



ఖమ్మం జిల్లా ప్రతినిధి, (శుభోదయం న్యూస్) : పాలేరు నియోజకవర్గంలోని వరద ముంపు బాధితులకు ప్రభుత్వ సాయంతో పాటు పొంగులేటి స్వరాజ్యం - రాఘవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ తరుపున తమ వంతు సాయం కూడా అందించనున్నట్లు తెలంగాణ రెవెన్యూ, విపత్తు నిర్వాహణ శాఖల మంత్రి పొంగులేటి



శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని రాజీవ్ గృహకల్ప, కరుణగిరి, నాల్గవ తరగతి ఉద్యోగుల కాలనీ, జలగం నగర్, పెద్దతండా, కె.బి.ఆర్ నగర్, అభయటౌన్ షిప్, దానవాయిగూడెం, రామన్నపేట తదితర ప్రాంతాల్లో బాధితులకు అందుతున్న వరద సహాయక చర్యలను ద్విచక్రవాహనం పై కలియతిరుగుతూ పరిశీలించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వరద ముంపు బాధితులకు శుక్రవారం సాయంత్రం కల్లా రూ.10వేల వారి అకౌంట్లలోకి జమ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతీ ఇంటికి వరద సాయం అందజేస్తామని బాధితులు ఎవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. కట్టు బట్టలతో సహా అనేక కుటుంబాలు నష్టపోయాయన్నారు. మహిళలకు రెండు చీరలు, పురుషులకు రెండు లుంగీలతో పాటు రెండు టీ షార్ట్ లను అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు వస్త్రాలు పంపిణీ




ఖమ్మం జిల్లా ప్రతినిధి, (శుభోదయం న్యూస్) : ఖమ్మం నగరంలో వరద దాటికి నిరాశ్రయులైన బాధితులు ఖమ్మంలోని మహిళా డిగ్రీ కళాశాలలోని పునరావాస కేంద్రంలో ఉన్న బాధితులకు ఉపాధ్యాయ భార్య భర్తలు బానోతు గోపి, కస్తూరిబాయి స్పందించి బాధితులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. సర్వం కోల్పోయి కట్టు బట్టలతో ఇండ్లు విడిచి పునరావాస కేంద్రంలో ఉన్న బాధితులకు తమ వంతుగా భరోసా కల్పించేందుకు వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు తమ వంతు చేయూతను అందించారు. స్వచ్ఛంద సంస్థలు, వివిధ రకాల సంస్థలు ఉపాధ్యాయులు, ఉద్యోగులు, వ్యాపార సంస్థలు స్పందించి తమకు తోచిన రీతిలో బాధితులకు సహాయం చేసి అండగా ఉండాలని గోపి, కస్తూరిబాయి విజ్ఞప్తి చేశారు.

# విపత్కర సమయంలో దాతృత్వాన్ని చాటండి

## సిపిఐ ఆధ్వర్యంలో కన్నతండాలో దుస్తుల పంపిణీ




ఖమ్మం జిల్లా ప్రతినిధి, (శుభోదయం న్యూస్): విపత్కర సమయంలో విజ్ఞులు దాతత్వాన్ని చాటి బాధితులను అదుకోవాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు తెలిపారు. ఎన్నడు చవిచూడని వరద బీభత్సాన్ని చవి చూస్తున్నామని సర్వసం కోల్పోయిన బాధితులకు బాసటగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఖమ్మం జివి మాల్ సహకారంతో ఖమ్మల రూరల్ మండలం కన్నతండాలో వరద బాధిత 250 కుటుంబాలకు దుస్తులు పంపిణీ చేశారు. ప్రతి ఇంటికి చీర, పంచె, కండువ, ఇతర దుస్తువులను అందించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ దాతృత్వాన్ని చాటిన జీవి మాల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఇతర స్వచ్ఛంద సంస్థలు కూడా ముందుకు రావాలని ఆయన కోరాడు. ఆకేరు నది పొంగడంతో అజ్మీరతండాలోని వందలాది ఇండ్లు ముంపుకు గురయ్యాయని ఆకస్మాత్తుగా వరద రావడంతో కట్టు బట్టలు తప్ప ఏమి మిగలలేదన్నారు. ప్రభుత్వం స్పందించే వరకు ఆగకుండా సిపిఐ ఆధ్వర్యంలో వివిధ రూపాలలో బాధితులకు సహాయ సహకరాలు అందిస్తున్నట్లు ఆయన తెలిపాడు. బాధితులకు భోజన సౌకర్యం, నుంచినీళ్లు, దుస్తులు అందిస్తున్నామని యువజన విద్యార్థి సంఘాలు స్వచ్ఛందంగా బాధితులకు సహకారం అందిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర రామ్మూర్తి, తాజా మాజీ సర్పంచ్ అజ్మీర ఉష్ప మాజీ ఎంపిటిసిలు ఏలూరి భాస్కరావు బానోత్ రామ్మూర్తి, సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి మల్లయ్య, సిపిఎం నాయకులు భూక్యా వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో రామగుండం ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లతో కలిసి పాల్గొన్న పెద్దపెల్లి ఎమ్మెల్యే



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (శుభోదయం న్యూస్) : విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ , జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె అరుణ శ్రీ , అదనపు కలెక్టర్ రెవెన్యూ జి శ్యాంప్రసాద్ లాల్ లతో కలిసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమం ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ తాను ఇంతగా ఎదగడానికి గురువులు నేర్పిన విద్యాబుద్ధుల కారణమని వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను అని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి నుంచి రాష్ట్రపతి హోదా వరకు ఎదిగిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించుకుంటున్నామని, మారుమూల ప్రాంతాల్లో విద్యార్థి తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను గుర్తించి వారిని సన్మానించడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఉపాధ్యాయ అవార్డు వచ్చిన ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. ఉపాధ్యాయులు ఈ పాఠశాల నాది ఈ విద్యార్థులు నా వారు అన్న భావనతో పనిచేసినప్పుడు విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపడుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు 12 వందల కోట్ల రూపాయలు వెచ్చించిందని అన్నారు. ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నందున బాధ్యతాయుతంగా పనిచేయాలని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య మెరుగుపరిచే విధంగా చర్యలు చేపట్టాలని పాఠశాలలో ఎలాంటి అవసరాలు ఉన్న ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. సింగరేణి ద్వారా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరానికి నోట్ బుక్స్ అందించడం జరుగుతుందని అన్నారు. మహిళ ప్రభుత్వ జూనియర్ కళాశాలను రెండు కోట్ల రూపాయలతో మరమ్మత్తులు చేయడం జరుగుతుందని అదేవిధంగా జిల్లా కేంద్రంలో మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని పెద్దపెల్లి ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు తీసుకుంటున్న ఉపాధ్యాయులకు, జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల అందరికీ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అభినందించారు, మన జిల్లాలో ఉపాధ్యాయులు చాలా బాగా పనిచేస్తున్నారని అదేవిధంగా మునుముందు కూడా ఇలానే పనిచేయాలని కోరారు జిల్లా యంత్రాంగం ద్వారా పాఠశాలకు కావలసిన మౌలిక వసతులు కల్పించగలము కానీ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడం ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వయస్సు వారి విద్యా సామర్థ్యాలు మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్న తీరు ప్రశంసనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, దేశంలో ప్రతి ఒక్క వ్యక్తి చదువుకోవాలి, చదువులో రాణించాలని, అత్యున్నత స్థాయిలో దేశాన్ని నడిపించాలని డాక్టర్. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయమని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు తమ వృత్తిలో రాణించాలంటే వృత్తిపట్ల శ్రద్ధ విద్యార్థులకు సులువుగా వేసే విధంగా విద్యాబోధన చేయాలని, విద్యార్థులకు చిన్న వయసు నుంచి మంచి అలవాట్లు నేర్పించాలని, నూతన విధానంలో విద్యాబోధన చేయాలని, చదువుతోపాటు క్రీడల్లో సైతం విద్యార్థులు పాల్గొనే దిశగా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని అన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన 42 మంది ఉపాధ్యాయులకు ముఖ్య అతిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డి . సి.ఇ.బి కార్యదర్శి వి. హనుమంతు, ఎ.సి.జి.ఇ ఎం. రామ్ రెడ్డి, సమగ్ర శిక్ష సమన్వయకర్త పి. ఎం. షేక్, ఉపాధ్యాయ సంఘం నాయకులు, జిల్లా విద్యాధికారి మాధవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు అద్భుతమైన స్థితిస్థాపకత, అనుకూలత మరియు సృజనాత్మకతను ప్రదర్శిస్తున్నారు

## ప్రొఫెసర్ సివి నరసింహులు




హైదరాబాద్, (శుభోదయం న్యూస్): ఎన్ ఎస్ ఎస్ - సి బి ఐ టి సహకారంతో చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఈ రోజు ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. ప్రార్థన, ఆత్మీయ నాట్యంతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సివి నరసింహులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఏ విద్యాసంస్థకైనా వెన్నెముకలాంటివారని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర చాల వుంటుంది. గత కొన్ని సంవత్సరాలుగా, ప్రపంచం అపూర్వమైన సవాళ్లను చూసింది. మన ఉపాధ్యాయులు ముఖ్యంగా ఆ సవాళ్లను ఎదుర్కొంటూ అద్భుతమైన స్థితిస్థాపకత, అనుకూలత మరియు సృజనాత్మకతను ప్రదర్శించారు. మహమ్మారి సమయంలో ఆన్‌లైన్ అభ్యాసానికి మారడం లేదా హైబ్రిడ్ విద్య యొక్క సంక్లిష్టతలను నావిగేట్ చేయడం వంటివి అయినా, మన ఉపాధ్యాయులు బలంగా ఉన్నారు, నేర్చుకోవడం ఎప్పుడూ ఆగిపోకుండా ఉండేలా చూసుకుంటారు. ఇందుకు ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. సిబిఐటి ప్రెసిడెంట్ శ్రీ ఎన్ సుభాష్ గారు ప్రియమైన ఉపాధ్యాయులకు సందేశాన్ని పంపించారు. మీరు ఈ సంస్థ యొక్క హృదయం. మీరు మీ పనిని సంప్రదించే శ్రద్ధ, అభిరుచి మరియు అంకితభావం నిజంగా స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఇంచార్జి డైరెక్టర్ ఆర్ అండ్ ఇ ప్రొఫెసర్ పి.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు కేవలం అధ్యాపకులే కాకుండా మార్గదర్శకులు, మార్గదర్శకులు, రోల్ మోడల్‌లు కూడా. ఉపాధ్యాయుని ప్రభావం తరగతి గది గోడలకు మించి విస్తరించి, వారి విద్యార్థుల జీవితాలపై శాశ్వత ప్రభావాన్ని చూపుతుంది. ఈ రోజు మనం ఆ ప్రభావాన్ని జరుపుకుంటాము. డైరెక్టర్ ఎ ఈ సి ప్రొఫెసర్ పబ్బోజి సురేష్ మాట్లాడుతూ, మనందరికీ తెలిసినట్లుగా, భారతదేశంలో ఉపాధ్యాయ దినోత్సవం ఒక ఆదర్శవంతమైన ఉపాధ్యాయుడు, పండితుడు, తత్వవేత్త మరియు భారతదేశ మాజీ రాష్ట్రపతి అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా జరుపుకుంటారు. అతని జీవితం మరియు పని మనకు ఉపాధ్యాయ వృత్తిలోని గొప్పతనాన్ని మరియు అది ఆజ్ఞాపించే అపారమైన గౌరవాన్ని గుర్తు చేస్తుంది. డాక్టర్ రాధాకృష్ణన్ "ఉపాధ్యాయులు దేశంలోనే అత్యుత్తమ మనస్సుగలవారు" అని విశ్వసించారు, మరియు ఈ రోజు, మన విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే అటువంటి తెలివైన మనస్సులను ఇక్కడ కలిగి ఉండటం మన అదృష్టం. డైరెక్టర్ అకడమిక్స్ ప్రొఫెసర్ కృష్ణవేణి మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం కేవలం వేడుక మాత్రమే కాదని, విద్య యొక్క ప్రాముఖ్యతను మరియు భవిష్యత్తును రూపొందించడంలో ఉపాధ్యాయులు పోషించే కీలక పాత్రను మనమందరం ప్రతిబింబించాల్సిన తరుణం. సమాజానికి వారు చేస్తున్న అమూల్యమైన కృషికి ఈరోజు మరియు ప్రతిరోజూ వారిని సన్మానిద్దాం. డైరెక్టర్ స్టూడెంట్ అఫైర్స్ అండ్ ప్రోగ్రెషన్ ప్రొఫెసర్ పివి రవీందర్ రెడ్డి ఉపాధ్యాయ దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదు, మనమందరం విద్య యొక్క ప్రాముఖ్యతను మరియు భవిష్యత్తును రూపొందించడంలో ఉపాధ్యాయులు పోషించే కీలక పాత్రను ప్రతిబింబించే క్షణం. సమాజానికి వారు చేస్తున్న అమూల్యమైన కృషికి ఈరోజు మరియు ప్రతిరోజూ వారిని సన్మానిద్దాం. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు దేశభక్తి గీతాలను ఆలపించి అధ్యాపకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# రామగుండం మహిళా గురుకుల కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



రామగుండం: సెప్టెంబర్05, (శుభోదయం న్యూస్) రామగుండంలో మహిళా గురుకుల కళాశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం సెప్టెంబర్ 5న సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ మాధవి, కళాశాల ఎస్‌విపి, జెవిపి పావని, రజిత, కళాశాల పేరంట్స్ కమిటీ చైర్మన్ కాంపల్లి సతీష్ పాల్గొని సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి పూలమాలలు వేశారు. అనంతరం ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు పేరంట్స్ కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సన్మాన కార్యక్రమం అనంతరం పేరంట్స్ కమిటీచైర్మన్ కాంపల్లి సతీష్ మాట్లాడుతూ అగ్గిలో ముంచిన, నీటిలో కరిగించిన చెరగనది విద్యని, అలాంటి విద్య బోధించే ఉపాధ్యాయులు దైవంతో సమానమని, మాతృ దేవోభవ, పితృ దేవోభవ, ఆచార్య దేవోభవ అంటే తల్లిదండ్రుల తరువాత గురువు దైవంతో సమానమని, గురు బ్రహ్మ, గురు విష్ణు, గురు దేవో, మహేశ్వర అని, అంటే గురువు దైవంతో సమానమని, విద్యార్థులు గురువు, గోవిందుడు ఒక్క వద్ద ఉంటే విద్యార్థులు గురువుకే నమస్కరిస్తారని, ఎందుకంటే గురువు చెబితే గోవిందుడు దైవం అని తెలిసిందని, అజ్ఞానం నుంచి జ్ఞానం వైపు నడిపించే వారే గురువులని, ఆయుధం కన్న అక్షరం పదునైనదని, అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని చాటి చెప్పారని, ఉపాధ్యాయ దినోత్సవం అంటే మొదటి మహిళా ఉపాధ్యాయురాలు తల్లి సావిత్రి బాయేనని, జ్యోతి బాపూలే సావిత్రి బాయికి విద్య నేర్పించి, మహిళలు విద్యావంతులు కావడానికి కారణమయ్యారని కొనియాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ రాష్ట్రపతిగా, ఉప రాష్ట్రపతిగా దేశానికి అనేక సేవలందించారని, వారు ఆదర్శ ప్రాయులని, మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ విద్యార్థులు ముందుకు సాగాలని, విద్యార్థులు ప్రతిభాపాటవాలతో గురుకుల కళాశాలకు మంచి పేరు తీసుకు రావాలని, ఉపాధ్యాయులు చెప్పే ప్రతి పాఠాన్ని శ్రద్ధగా వింటూ ఉపాధ్యాయులకు మంచి పేరుకు తీసుకు రావాలని, విద్యార్థి ఫస్ట్ క్లాస్‌లో పాసైనట్లు ఉపాధ్యాయునికి తెలిసినప్పుడు వారికి కలిగే సంతోషం గొప్పదని, విద్యార్థులు ఉన్న ఊరుకు, కన్న తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని కోరుతూ, పదవ తరగతిలో రామగుండం గురుకుల కళాశాలలో 10జిపిఎ సాధించిన విద్యార్థులకు పేరంట్స్ కమిటీ ఆధ్వర్యంలో అభినందనలతోపాటు నగదు బహుమతులు అందజేస్తామని తెలిపారు. పేరంట్స్ కమిటీ ప్రధాన కార్యదర్శి మురళీధర్ మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రి బాయిపూలేపై చక్కని పాట పాడి పిల్లలకు మంచి సందేశాన్ని అందించారు. కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ మాధవి మాట్లాడుతూ పిల్లలందరూ తమ కుటుంబ సభ్యులని, మీరంతా క్రమశిక్షణతో విద్యను నేర్చుకొని అధిక శాతం మార్కులు సాధించి గురుకుల కళాశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకు రావాలని కోరుతూ గురుకుల పాఠశాల అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పేరంట్స్ కమిటీ చైర్మన్ కాంపల్లి సతీష్, వైస్ చైర్మన్ గాదె క్రాంతి, ప్రధాన కార్యదర్శి దుర్గం మురళీధర్, సెక్రటరీ సంకె సతీష్, జాయింట్ సెక్రటరీ స్వాతి, అడ్వైజర్స్ కె.భాగ్యలక్ష్మి, కన్నం సంపత్, తిరుమల, పల్లె శ్రీను, నిర్మల, సోమయ్య, శంకర్‌తోపాటు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు జి.శ్రీలత, ఎం.తేజశ్వి, కె.రజిత, ఎం.నర్మద, కె.రజిత, డి.పావని, సిహెచ్.అరుణ దేవి, ఎల్.సునీత, ఇ.మాధవి, ఎన్.లావణ్య, ఎన్.లావణ్య, కె.సుమత, ఎం.సరిత, ఎం.రజిత, ఎస్.జ్యోతి, కె.రాజేశ్వరీ, బి.అమృత, బి.శ్రీదేవి, ఎ.ఇందిరా, ఎం.రాజు, రాజేందర్, సతీష్, కిరణ్, మమత సిబ్బంది పాల్గొన్నారు.



# కెవిపిఎస్ ఆధ్వర్యంలో వరద బాధితులకు పాల ప్యాకెట్ల పంపిణీ

## వరదల్లో నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని ఆదుకోవాలి




ఖమ్మం జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 5, (శుభోదయం న్యూస్): వరదల్లో నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని ఎలాంటి తారతమ్యం లేకుండా ఆదుకోవాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం న స్థానిక కాల్వోడ్డు, జలగం నగర్ ప్రాంతాల్లోని ఎస్సీ కాలనీలను, వరదల్లో నష్టపోయిన కుటుంబాలను కెవిపిఎస్ ప్రతినిధి బృందం పరామర్శించి పాల ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ ప్రకృతి భీభత్సం సృష్టించిన వరదల్లో చిక్కుకొని కొన్ని వేల కుటుంబాలు రోడ్డున పడి నిరాశ్రయులైన సాయం కోసం ఎదురు చూస్తున్న ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులను విడుదల చేసి పునరావాస చర్యలు చేపట్టాలని, ఇళ్లు కోల్పోయిన వారికి డబల్ బెడ్ రూమ్ లు నిర్మించాలని, బస్తిలలో మౌళిక వసతుల కల్పనపై దృష్టి పెట్టాలని, భవిష్యత్ లో ఇలాంటి విపత్తులు సంభవించకుండా సరైన చర్యలు చేపట్టాలని, ఎలాంటి తారతమ్యాలు లేకుండా అందరినీ ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పాపిట్ల సత్యనారాయణ, మండల నాయకులు వెలుతురు పుల్లారావు, ఎస్సీ కాలనీ వాసులు నూకల బాలరాజు, కస్తాల ప్రభుదాస్, దరిశ నాగేశ్వరరావు, నూకల కోటమ్మ, దరిశ వెంకమ్మ, గడదాసు మంగమ్మ, చౌటు దివ్య, కస్తాల కవిత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి మరియు ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా సి అంజి రెడ్డి పాల్గొన్నారు. అంజిరెడ్డి మాట్లాడుతూ మన దేశానికి ఉపాధ్యాయులు వెన్నుముక సమాజంలో మంచితనాన్ని పెంపొందించి



దేశాభివృద్ధికి ఎంతోమంది డాక్టర్లను ఇంజనీర్లను కలెక్టర్లను వ్యవస్థను మొత్తం తయారు చేసేదే ఈ ఉపాధ్యాయ స్థానమని వారు పేర్కొన్నారు సమాజంలో ఒక విశిష్టమైన స్థానమే ఉపాధ్యాయులది సర్వేపల్లి రాధాకృష్ణన్ ఒక సాధారణ ఉపాధ్యాయునిగా మొదలైన తన జీవితం రాష్ట్రపతి వరకు కూడా అంచలంచలుగా ఎదిగారు వారిని స్మరించుకుంటూ ఈరోజు ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జగన్మోహన్ రెడ్డి, మధుసూదన్, మరియు ఉపాధ్యాయులు సంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాపరెడ్డి, మండల అధ్యక్షులు జగన్ రెడ్డి, దుర్గేష్, వీరేష్, నరసింహులు, లడ్డు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి

## గురువులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

## పటాన్‌చెరు పట్టణంలో గల వివిధ పాఠశాలలలో సుమారు 75 మంది ఉపాధ్యాయులకు సన్మానించిన యువ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎండిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ఫౌండేషన్ కో-ఫౌండర్, బీఆర్ఎస్ యువ నాయకుడు మాదిరి



ప్రిథ్వీరాజ్ పటాన్‌చెరు జిహెచ్ఎంసి పరిధిలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ప్రభుత్వ పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ప్రాథమిక ఉన్నత పాఠశాల, ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు అమరేందర్, జంగులు, ఫౌండేషన్ ప్రెసిడెంట్ మధు పాటు ఎం డి ఆర్ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, టీచర్లు, విద్యార్థులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన స్నేహితులు....



అడ్డగూడూర్, (శుభోదయం న్యూస్): అడ్డగూడూర్ మండల పరిధిలోని లక్ష్మి దేవి కాల్వ గ్రామాని చెందిన పర్రెపాటి సైదులు- లక్ష్మి వారికుమారుడు పర్రెపాటి వెంకటేష్ అనే వ్యక్తి ఇటీవల ప్రమాదవశాత్తు మరణించగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన స్నేహితులు చిగుళ్ల మహేష్,పనుమటి సతీష్,పనుమటి నరేష్,హాజరై మృతుని చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మృతుని కుటుంబ సభ్యులకు తోటి స్నేహితులు లక్ష్మీదేవి కాల్వ గ్రామానికి చెందిన 2009 %ూాజ% బ్యాచ్ వారు ఆర్థిక సహాయంగా రూ.11వేలు నగదును గురువారం అందించి మీ కుటుంబానికి మేమున్నామన్న భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో చిగుళ్ళ మహేష్,బండి రమేష్,ఆకుల భిక్షం,గుంజ గణేష్,ఆకుల హరీష్ ,పనుమటి సతీష్ ,పనుమటి నరేష్ ,పొడిచేడు సుమన్,బొమ్మగానీ సతీష్,బండి మహేష్,పనుమటి చంటీ,బండి శ్రవణ్,చెట్టిపల్లి ప్రవీణ్,కప్పల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్) : పెద్దపల్లి జిల్లాలోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు దీనిలో భాగంగా కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్ కేక్ కట్టింగ్ చేసి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు దీనిలో



భాగంగా కళాశాల అదినేత అల్లెంకి శ్రీనివాస్ మరియు ప్రిన్సిపల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయ వృత్తి నుండి ప్రొఫెసర్గా మరియు వైస్ ఛాన్సలర్ మన దేశానికి ఉపరాష్ట్రపతిగా రాష్ట్రపతిగా ఎనలేని సేవలు అందించారని వారి సేవలను గుర్తించి భారత ప్రభుత్వం భారతరత్న అవార్డు తో సత్కరించడం జరిగిందని వారిని ఆదర్శంగా తీసుకొని నేటి విద్యార్థులు గొప్పగా ఎదగాలని సూచించారు అదేవిధంగా పెద్దపల్లి జిల్లాలోని సివిల్ హాస్పిటల్లో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు 10 యూనిట్ల రక్తదానం చేయడం జరిగింది వీరిని కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్ ప్రిన్సిపల్ జే రవీందర్ మరియు లెక్చరర్స్ అభినందించారు.

# ఎమ్మెల్సీ కోదండరామును కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన .....

## విద్యార్థి జనసమితి రాష్ట్ర నాయకులు డప్పు గోపి



అడ్డగూడూర్, ( శుభోదయం న్యూస్) : తెలంగాణ ఉద్యమ రథసారథి, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం జన్మదిన సందర్భంగా నేడు హైదరాబాద్ తాను నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన విద్యార్థి జన సమితి రాష్ట్ర నాయకులు డప్పు గోపి.... తదనంతరం విద్యార్థి, యువజన సమితి ఆధ్వర్యంలో హాస్పిటల్ లో గల కోరెంటి ఫీవర్ హాస్పిటల్ లో రోగులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డప్పు గోపి మాట్లాడుతూ... ఉపాధ్యాయ దినోత్సవం రోజునే మా గురువు అయినటువంటి ప్రొపెసర్ కోదండరాంను కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం ఆనందంగా ఉందని అన్నారు.కోదండరాంకి ఈ పుట్టినరోజు చాలా ప్రత్యేకం అని తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ కోసం తన పదవులను, ప్రాణాలను లెక్కచేయకుండా తెలంగాణ ఉద్యమం కోసం అహర్నిశలు కష్టపడినటువంటి వ్యక్తికి నాడు కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం మోసం చేసిందని అయిన ఆ బాధను దిగమింగుకోని మళ్ళీ ఆ ప్రభ్వానికి తగిన గుణపాఠం చెప్పి మార్పు తేవడం జరిగింది.అలా మార్పు తెచ్చిన కోదండరాం ను ప్రస్తుత ప్రభుత్వం మాట నిలబెట్టుకోని ఎమ్మెల్సీ పదవిని ఇవ్వడంతో నేడు తెలంగాణ జన సమితి నాయకులు కోదండరామ్ ని ఎమ్మెల్సీ పదవిలో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వారందరికి కన్నుల పండుగగా ఉందని అన్నరు.ఈ కార్యక్రమంలో యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు సలీం పాషా, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు మాసంపల్లి అరుణ్ కుమార్, సుశీల్, దిలీప్ కుమార్,రాజు,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ &ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ...



అడ్డగూడూర్, ( శుభోదయం న్యూస్) : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని ఎస్ఎల్ఎన్ఎస్ హాల్లో గురువారం రోజున తెలంగాణ రాష్ట్ర ఎస్సీ & ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.ఆర్. రవీందర్ మరియు ప్రధాన కార్యదర్శి బొట్ల.రాజేశ్వర్ ఆధ్వర్యంలో ఎస్సి &ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లు రిజర్వేషన్లు యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వివాస్పదమైన టిఓ ఓ 954 ఎం ఓ ఓ 37 ఎస్ పి ఓ ఓ 101 టీజీ 0062 ఆర్డర్ను రద్దు చేయాలని,కాన్సిక్విన్షియల్ సీనియారిటీ కొనసాగించాలని, ఆర్టిజన్ డిమాండ్స్ కన్వర్షన్స్ మరియు ఏపీ సెబ్ సర్వీస్ రూల్స్ వర్తింపచేయాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్తంగా 11 వ తారీకు నుండి 16 తారీకు వరకు డివిజన్ మరియు సర్కిల్ ఆఫీసులో ముందు నిరసన కార్యక్రమం చేపట్టాలని 17వ తారీకు రోజున టి జి ఎన్ పి డి సి ఎల్ కార్పొరేట్ ఆఫీస్ హనుమకొండలో నిరసన సభను విజయవంతం చేయాలనీ, 20తారీకు న హైదరాబాద్ లోని టి జి ఎన్ పి డి సి ఎల్ కార్పొరేట్ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ %ఆ% ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల భువనగిరి డివిజన్ అధ్యక్షులు సిలువేరు జైపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాలెంలదుర్గయ్య, చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులు సిహెచ్ సూర్యనారాయణ, భువనగిరి డివిజన్ కార్యదర్శి వి.శ్రీనివాస్, చౌటుప్పల్ డివిజన్ కార్యదర్శి ఎం బిక్షపతి చౌటుప్పల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి జంగయ్య, మరియు వై స్వరూప సువాలి విజయలక్ష్మి కృష్ణవేణి శిరీష స్వాతి ఎస్సీ ఎస్టీ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గురువులు భవిష్యత్తు మార్గదర్శకులు : నీలం మధు ముదిరాజ్

## ఉపాధ్యాయులను సన్మానించిన నీలం మధు ముదిరాజ్



పటాన్చెరు, (శుభోదయం న్యూస్): గురువులు విద్యార్థుల భవిష్యత్తు మార్గదర్శకులని మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.టీచర్స్ డే ని పురస్కరించుకొని చిట్కుల్లోని ఎన్ఎంఆర్ క్యాంప్ కార్యాలయంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతంగా ఎదిగేందుకు గురువులు చేసే సహకారం వెలకట్టలేనిది అన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో ఒక్కొక్క దశలో గురువులు మార్గదర్శకులుగా ఉంటారని తెలిపారు. బాల్యంలో తల్లిదండ్రులు, పాఠశాలలో టీచర్లు, ఉద్యోగ సమయంలో పై అధికారులు, రాజకీయంలో తమకు నచ్చిన మెచ్చిన నాయకులను గురువుగా భావిస్తారన్నారు. తమ శిష్యులు ప్రయోజకులై జీవితంలో స్థిరపడితే గురువులకు అంతకు మించిన సంతోషమేది ఉండదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు గురువుల మాట తూచా తప్పకుండా పాటిస్తూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు, ఆ తర్వాత సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన నీలం మధు ముదిరాజ్, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుంకరి రవీందర్,వి నారాయణ రెడ్డి, మాజీ సభ్యులు వెంకటేశ్,మురళీ,రాజ్ కుమార్,కృష్ణ, శ్రీను,అనిల్,తది తరులు పాల్గొన్నారు.

# సమాజం అభివృద్ధికి ఉపాధ్యాయులు పాత్ర ఎంతో ముఖ్యం

## ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా వారికి శాలువాతో సన్మానించిన ఎస్ఆర్ ట్రస్ట్ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి



పటాన్చెరు : (శుభోదయం న్యూస్):సమాజం అభివృద్ధి చెందాలంటే ఉపాధ్యాయుల చేతుల మీద ఉందని ఉపాధ్యాయులు విద్యార్థులకు సక్రమమైన విధానంలో విద్య బోధిస్తే భవిష్యత్తులో విద్యార్థులందరూ మంచి సమాజం ఏర్పచుకుంటారని ఎస్ ఆర్ ట్రస్ట్ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. అదేవిధంగా ఒక ఇంజనీరింగ్ కావాలన్నా ఒక డాక్టర్ కావాలన్నా ఒక లాయర్ కావాలన్నా ఒక టీచర్ కావాలన్నా ఉపాధ్యాయులు పాత్ర ఎంతో ముఖ్యం ఉంటుందని మరియు గురువులను గౌరవించడం మన బాధ్యతానే వారికి రామచంద్రపురం పట్టణంలోని మండల ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులందరికీ శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి : యస్ఐ నాగరాజు




అడ్డగూడూర్, ( శుభోదయం న్యూస్) : అడ్డగూడూర్ మండలో గల స్థానిక పోలీస్ స్టేషన్లో గురువారం రోజున అడ్డగూడూర్ మండల సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... అడ్డగూడూర్ మండల ప్రజలకు ముందస్తుగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా భక్తి శ్రద్ధలతో మండల ప్రజలు జరుపుకోవాలని అన్నారు.ఎవరైనా అవాంతరనీయ సంఘటనలు జరుగకుండా చూసుకోవాలని హెచ్చరించారు.అలాగే వినాయకుడి విగ్రహాల ప్రతిష్టించే కమిటీ సభ్యులకు యస్ఐ నాగరాజు పలు సూచనలు చేశారు.అవి....1. ప్రతి విగ్రహనికి పోలీస్ వారి నుండి తప్పనిసరిగా పర్మిషన్ తీసుకొని ఉండాలి.2. మండపం రోడ్ కి అడ్డంగా పెట్టి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించకూడదని.3 మండపానికి కరెంట్ మరియు ల్యాండ్ ఓనర్ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని,4 మండపం వద్ద షాట్ సార్క్యూట్ కాకుండా జాగ్రత్తలు చూసుకోవాలని, కరెంట్ తీగ అతుకులు ఉండి,ఇన్సూలేషన్ కట్ అయి ఉన్న కరెంటు వైర్ లు ఉపయోగించకూడదని,5. మండపం వద్ద నీళ్ల డ్రమ్ము నిండా నీరు మరియు సంచులలో ఇసుక నింపి పెట్టాలని,6.మండపం వద్ద స్పీకర్లు ఉదయం 05.30 గంటల నుండి రాత్రి 10.00 గంటల వరకు మాత్రమే పెట్టాలని, మరియు సౌండ్ తక్కువ మోతాదులో పెట్టుకోవాలని,సౌండ్ ఇతరులకు ఇబ్బంది కల్గించే విదంగా ఉండకూడదని,7. పండగ వల్ల మీ మీ ఇళ్లల్లో,కుటుంబాల్లో సంతోషం ఉండాలి, కానీ విషాదం ఏర్పడే విదంగా ఉండరాదని, పండగ అంటే సంతోషం కదా అని ఇతరులను ఇబ్బంది పెట్టి మీరు సంతోష పడే విధంగా ప్రవర్తించరాదని,8. ప్రతి మండపం వద్ద రాత్రి పగలు కాపలా ఉండేలా మండల నిర్వాహకులు చూసుకోవాలని, అలా అన్నింటికి వీలు అయ్యే విధంగా మసులుకుంటేనే విగ్రహాలు పెటాలని అన్నారు.9. మద్యం, మాంసాహారం భుజించి సేవించి మండపాలలో ఉండకూడదు, రాత్రి వేళల్లో, తాగుకుంటూ మరియు పేకాట ఆడుకుంటూ ఉంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును.హిందూ ధర్మాలను శాసనాలను కించపరిచే విధంగా ఏ ఒక్కరూ నడుచుకోరాదని హెచ్చరించారు.10. మండపం వద్ద ఏదైనా సంఘటన జరిగినట్లయితే సంబంధిత శాఖలకు సమాచారం అందించాలని,11. పండగ రోజుల్లో తాగి గొడవలు పడకూడదు, అలా గొడవల వల్ల మీ కుంటుంబం ఇబ్బందుల పాలు అవుతుందని సూచించారు.12. ముఖ్యంగా రాజకీయాలకు సంబంధించిన ప్రసంగాలు చేసిన కానీ, రాజకీయ పాటలు పెట్టినా కానీ అట్టి మండపం నిర్వాహకులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోబడును.13.నిమజ్జనం రోజు రాత్రి వరకు ఉండకుండా తొందరగా తగు జాగ్రత్తలు తీసుకొని నిమజ్జనం చేయాలి.నిమజ్జనం రోజున పెద్ద పెద్ద శబ్దాలు వచ్చేలాగ డిజే లు పెట్టినట్లయితే అట్టి డిజేలు లను సీజ్ చేసి కేసు నమోదు చేయబడుతుందని అందుకే అడ్డగూడూర్ మండల పరిధిలోని 17 గ్రామ పంచాయతీల మండపాల నిర్వాహకులు మండల ప్రజలు భక్తులు సహకరించాలని కోరారు.

# రామగుండం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకల్లో.....

## ముఖ్యఅతిథిగా విచ్చేసిన రామగుండం శాసనసభ్యులు గౌరవ శ్రీ రాజ్ ఠాగూర్




రామగుండం:(శుభోదయం న్యూస్): విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ గారు అన్నారు. గురువారం రామగుండం జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో లో జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో , రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ గారు, సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్దపెల్లి ఎమ్మెల్యే రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ తాను ఇంతగా ఎదగడానికి గురువులు




నేర్పిన విద్యాబుద్ధుల కారణమని వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను అని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి నుంచి రాష్ట్రపతి హోదా వరకు ఎదిగిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించుకుంటున్నామని, మారుమూల ప్రాంతాల్లో విద్యార్థు తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను గుర్తించి వారిని సన్మానించడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఉపాధ్యాయ అవార్డు వచ్చిన ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. ఉపాధ్యాయులు ఈ పాఠశాల నాది ఈ విద్యార్థులు నా



వారు అన్న భావనతో పనిచేసినప్పుడు విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపడుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు 12 వందల కోట్ల రూపాయలు ఇచ్చింది అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అయోధ్య సింగ్ గారు ఉపాధ్యాయులు విద్యార్థులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు ,వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# దూరవిద్యలో చదివే వారికి వయస్సుతో నిమిత్తం లేదు

## కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య డైరెక్టర్ ప్రొఫెసర్ రామచంద్రం



గోదావరిఖని టౌన్: సెప్టెంబర్05, (శుభోదయం న్యూస్): కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రంలో విద్యను అభ్యసించిన వారు ఎంతోమంది ఉన్నత శిఖరాల్లో ఉన్నారని , అనివార్య కార్యాల వల్ల మధ్యలో చదువు ఆపేసిన వారికి దూర విద్యాలో చదవడానికి చక్కటి అవకాశం అని కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ రామచంద్రం పేర్కొన్నారు. ఈ విద్యా సంవత్సరానికి గాను 2024 -25 అండర్ గ్రాడ్యుయేట్ , పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు చేయుటకు నోటిఫికేషన్ విడుదల కాబడినది. యువత, ఉద్యోగస్తులు, వివిధ ప్రభుత్వ,ప్రైవేట్ కంపెనీలో చేసేవారు సైతం దూరవిద్యలో చదువుకొని మంచి ఉద్యోగాలు సాధించవచ్చు అని అన్నారు. యువతలో క్రేజీ పెరుగుతున్న లైబ్రరీ సైన్స్ , ఎంఎస్సీ సైకాలజీ, ఎం ఎస్ సి డబ్ల్యూ. కోర్సులు. కాకతీయ విశ్వవిద్యాలయం దూర విద్యలో యువతలో, విద్యార్థులలో, ముఖ్యంగా మహిళలలో లైబ్రరీ సైన్స్, ఎమ్మెస్సీ సైకాలజీ, ఎమ్మెస్ డబ్ల్యూ ఇలాంటి కోర్సులు చేస్తే ఉద్యోగ అవకాశాలు ఎక్కువ అని యువత, యువకులు, మహిళలు కోర్సులపై ఎక్కువ మన్నిక చూపిస్తున్నారు, అలాగే లైబ్రరీ సైన్స్ చేసిన వారికి ఉద్యోగ అవకాశాలు ఎక్కువ అని మహిళలు విద్యార్థులు ఈ సంవత్సరం ఈ కోర్సు పై మక్కువ చూపిస్తున్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం దూర విద్యా కేంద్రంలో డిగ్రీ, పీజీ చేరుటకు చివరి తేదీ సెప్టెంబర్ 30 వరకు కలదు. యూజీ, పిజి కోర్సులు చేయడానికి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కూడా కల్పించామని కాకతీయ విశ్వవిద్యాలయం డైరెక్టర్ ప్రొఫెసర్ రామచంద్రం పేర్కొన్నారు.

# కృష్ణవేణి వికాస్ కళాశాలలో అంబరాన్నంటిన టీచర్స్ డే వేడుకలు

## వెలుగులో నడవడం కాదు పదిమంది నడవడానికి వెలుగును అందించడం విశేషం

## డాక్టర్ నాగండ్ల రవికుమార్, కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల ఛైర్మన్ అండ్ డైరెక్టర్



రామగుండం: (శుభోదయం న్యూస్) : చరిత్ర లిఖించేది చదువుతోనే అని విద్యార్థినీ విద్యార్థులకు సూచన చేశారు కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాల ఛైర్మన్ అండ్ డైరెక్టర్ నాగండ్ల జమున రవికుమార్. ఈ మేరకు గోదావరిఖనిలోని మార్కండేయ కాలనీలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాలులో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను కళాశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్, డైరెక్టర్, ప్రిన్సిపాల్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ , డైరెక్టర్ మాట్లాడుతూ.....



విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం తాపత్రయపడేది గురువు అని తెలిపారు. వెలుగులో నడవడం కాదు పదిమంది నడవడానికి వెలుగును అందించడం విశేషం అని ఆ స్థాయికి ఎదగడానికి కాన్ఫిడెన్సుతో, పాజిటివ్ ఆలోచనతో చదువుకొని మంచి మార్కులు సాధించి ఉద్యోగాలు సాధించాలి అని అన్నారు. తల్లిదండ్రుల ఆకాంక్షను నెరవేర్చాలి అని తెలిపారు. టీచర్స్ డే సందర్భంగా ఎంపీసీ బైపిసిసి విద్యార్థినీ విద్యార్థులు ఛైర్మన్ డైరెక్టర్ ప్రిన్సిపాల్ లెక్చరర్లు అందరిని శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం కళాశాల ఛైర్మన్ పాత్రికేయులను వేదికపైకి ఆహ్వానించి పెన్నులను బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల సంభాషణలతో, ఆటపాటలతో, కేరింతలతో కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగినది. వేడుకలలో కళాశాల ప్రిన్సిపల్ వెంకన్న, అకాడమిక్ ప్రిన్సిపాల్ తిరుపతి రెడ్డి, లెక్చరర్లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలు అందించిన పలు ఉపాధ్యాయులకు సన్మానం




గోదావరిఖని (శుభోదయం న్యూస్) : : విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ గారు అన్నారు. గురువారం ఎన్టిపిసి విశ్వభారతి స్కూల్ లో జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో , రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ గారు, సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన




గావించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్దపెల్లి ఎమ్మెల్యే రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ తాను ఇంతగా ఎదగడానికి గురువులు నేర్పిన విద్యాబుద్ధుల కారణమని వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను అని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి నుంచి రాష్ట్రపతి హోదా వరకు ఎదిగిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించుకుంటున్నామని, మారుమూల ప్రాంతాల్లో విద్యార్థు తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను గుర్తించి వారిని సన్మానించడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఉపాధ్యాయ అవార్డు వచ్చిన ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. ఉపాధ్యాయులు ఈ పాఠశాల నాది ఈ విద్యార్థులు నా వారు అన్న భావనతో పనిచేసినప్పుడు విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపడుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు 12 వందల కోట్ల రూపాయలు ఇచ్చింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు ,వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

## పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్ ):పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె అరుణ శ్రీ అదనపు కలెక్టర్ రెవెన్యూ జి శ్యాంప్రసాద్ లాల్ లతో కలిసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమం ప్రారంభించారుఈ సందర్భంగా కార్యక్రమం ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ తాను ఇంతగా ఎదగడానికి గురువులు నేర్పిన విద్యాబుద్ధుల కారణమని వారికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను అని అన్నారు ఉపాధ్యాయ వృత్తి నుంచి రాష్ట్రపతి హోదా వరకు ఎదిగిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించుకుంటున్నామని మారుమూల ప్రాంతాల్లో విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను గుర్తించి వారిని సన్మానించడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారుఉపాధ్యాయ అవార్డు వచ్చిన ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు ఉపాధ్యాయులు ఈ పాఠశాల నాది ఈ విద్యార్థులు నా వారు అన్న భావనతో పనిచేసినప్పుడు విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపడుతుందని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు 12 వందల కోట్ల రూపాయలు వెచ్చిచ్చిందని ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నందున బాధ్యతాయుతంగా పనిచేయాలని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య మెరుగుపరిచే విధంగా చర్యలు చేపట్టాలని పాఠశాలలో ఎలాంటి అవసరాలు ఉన్న ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారుసింగరేణి ద్వారా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరానికి నోట్ బుక్స్ అందించడం జరుగుతుందని




మహిళ ప్రభుత్వ జూనియర్ కళాశాలను రెండు కోట్ల రూపాయలతో మరమ్మత్తులు చేయడం జరుగుతుందని అదేవిధంగా జిల్లా కేంద్రంలో మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని పెద్దపెల్లి ఎమ్మెల్యే తెలిపారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు తీసుకుంటున్న ఉపాధ్యాయులకు మరియు జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల అందరికీ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అభినందించారు మన జిల్లాలో ఉపాధ్యాయులు చాలా బాగా పనిచేస్తున్నారని అదేవిధంగా మునుముందు కూడా ఇలానే పనిచేయాలని కోరారు జిల్లా యంత్రాంగం ద్వారా పాఠశాలకు కావలసిన మౌలిక వసతులు కల్పించగలము కానీ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడం ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వారి విద్యా సామర్థ్యాలు మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్న తీరు ప్రశంసనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ దేశంలో ప్రతి ఒక్క వ్యక్తి చదువుకోవాలి చదువులో రాణించాలని అత్యున్నత స్థాయిలో దేశాన్ని నడిపించాలని డాక్టర్. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయమని ఉపాధ్యాయులు తమ వృత్తిలో రాణించాలంటే వృత్తిపట్ల శ్రద్ధ విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే విధంగా విద్యాబోధన చేయాలని విద్యార్థులకు చిన్న వయసు నుంచి మంచి అలవాట్లు నేర్పించాలని నూతన విధానంలో విద్యాబోధన చేయాలని చదువుతోపాటు క్రీడల్లో సైతం విద్యార్థులు పాల్గొనే దిశగా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని అన్నారుఅనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన 42 మంది ఉపాధ్యాయులకు ముఖ్య అతిధులు ఘనంగా సన్మానించారుఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మాధవి డి . సి.ఇ.బి కార్యదర్శి వి హనుమంతు ఎ.సి.జి.ఇ ఎం. రామ్ రెడ్డి సమగ్ర శిక్ష సమన్వయకర్త పి ఎం. షేక్ ఉపాధ్యాయ సంఘం నాయకులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు


## జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంలో

# పాల్గొన్న పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ




ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్ ): జగిత్యాల జిల్లా సమీకృత కలెక్టరేట్ లో పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల లో బాగంగా జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రధాన ఉత్సవ కార్యక్రమానికి ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తో కలిసి పాల్గొన్న పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ..వంశీకృష్ణ మాట్లాడుతూవిద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకంతమ తాతగారు దివంగత నేత కాక నిరుపేదల కోసం అంబేద్కర్ ఎడ్యుకేషన్ స్కూల్స్ ని ప్రారంభించారని వాటిలో గత కొన్ని సంవత్సరాలుగా ఉచితంగా విద్యాభ్యాసంకల్పిస్తున్నామని ,ఇది ఉపాధ్యాయుల కృషి ఫలితంగానే మెరుగైన ఫలితాలు లభించేలా చేయడానికి ఒక ప్లాట్ ఫామ్ లాంటిది అని తెలియజేయడం జరిగింది. విద్యాలయాల్లో మౌలిక వసతుల కల్పన కి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది అని ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులకు సన్మానం ఆనందించే విషయం అని అక్కడికి వచ్చిన ఉపాధ్యాయులందుకి అందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎంపీడీఓ గా విష్ణువర్ధన్ బాధ్యతలు స్వీకరణ



పాపన్నపేట(శుభోదయం న్యూస్):పాపన్నపేట ఎంపీడీఓ గా విష్ణువర్ధన్ గురువారం మండల



ప్రజాపరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.వెల్దుర్తి మండలంలో విధులు నిర్వహించి,బదిలీపై పాపన్నపేటకు వచ్చారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ..ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు.కాగా ఇది వరకు పాపన్నపేట ఇంచార్జ్ ఎంపీడీఓ గా రఘు బాధ్యతలు నిర్వహించారు.

# అక్రమంగా తొలగించిన గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ గెస్ట్ ఫ్యాకల్టీ భోదనేతర సిబ్బందిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలి



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్ ):తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ పాఠశాలల్లో గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న 6000 వేల మంది పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా సుమారు 300 మంది కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ గెస్ట్ ఫాకల్టీ భోదనేతర సిబ్బందిని తేదీ 31/08/24 నా సర్కులర్ ద్వారా ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా తేది 04/09/2024 నాడు అక్రమంగా విధుల నుండి తొలగించారుఇట్టి చర్యలను తెలంగాణ ప్రజా ఫ్రంట్ టీపీఫ్ పెద్దపల్లి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందిఈ సందర్భంగా తెలంగాణ ప్రజా ఫ్రంట్ టీపీఫ్ తెలంగాణ గురుకుల పాఠశాలల పేరెంట్స్ అసోసియేషన్ టీజీపిఏ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలల ఉపాధ్యాయులు కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు కి వినతి పత్రం అందించడం జరిగిందిఈ సందర్భంగా సంఘాల ప్రతినిధులు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఎంతో నిబద్ధత క్రమశిక్షణ తో వృత్తినే నమ్ముకొని పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దుతున్న సిబ్బందిని ఉన్నపళంగా ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా తొలగించడం చట్టవిరుద్ధమని వారు అన్నారుగత ప్రభుత్వ హయాంలో సంక్షేమ మంత్రిత్వ శాఖ గురుకుల సొసైటీ నోటిఫికేషన్ కలెక్టర్ ఆర్డర్ డెమో ల ద్వారా నియమించిన ఉపాధ్యాయులను పనిచేసే చోట ఖాళీ ఉన్నకూడా వారిని తొలగించడం శోచనీయమనిప్రభుత్వ అనాలోచిత చర్యల వల్ల గురుకులాల్లో చదువుతున్న వేలాది ఏస్సి ఎస్టి బీసీ మైనారిటీ పేద విద్యార్థులు చదువులకు దూరమయ్యే పరిస్థితులు నెలకొన్నాయని అన్నారుఇది మొత్తంగా గురుకుల పాఠశాలను ఎత్తివేసి ప్రభుత్వ విద్యను ధ్వంసం చేసి కార్పొరేట్ విద్యను ప్రోత్సహించే కుట్రలో భాగంగానే ఇది జరుగుతున్నదని వారు ఆరోపించారుఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అక్రమంగా తిలిగించిన కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ గెస్ట్ ఫాకల్టీ భోదనేతర సిబ్బందిని వెంటనే ఎలాంటి షరతులు లేకుండా విధుల్లోకి తీసుకోవాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ టీపీఫ్ పెద్దపల్లి జిల్లా కమిటీ తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ టీజీపి ఏ ప్రక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ టీపీఫ్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య టీ జీ పి ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్ దార మధు టి జి పి ఏ జిల్లా ప్రధానకార్యదర్శి కె ఎల్ మూర్తి,జిల్లా ఉపాధ్యక్షులు ఉత్తర్ల మహేష్,జిల్లా కోశాధికారి దుర్గం కుమార్ జిల్లా మీడియా ఇంచార్జీ మరియు పెద్దపల్లి ఎట్ సుల్తానాబాద్ బాలుర గురుకుల పాఠశాల కళాశాల వైస్ ఛైర్మన్ దేవి రాజేందర్ టి జి పి ఏ జిల్లా కార్యవర్గ సభ్యులు కాల్వ కుమార్ పేరెంట్స్ కమిటి మీడియా ఇంచార్జీ లంక దాసరి భాస్కర్ కార్యవర్గ సభ్యులు గుండెటి శ్రీనివాస్ సిబ్బంది అరవింద్ సురేష్ రమేష్ శ్రీనివాస్ రవీందర్ ఆనంద్ లింగయ్య రామకృష్ణ రెడ్డి రాజమౌళి సంతోష్, ధర్మాచారి దేవదాసు రాజేష్ అనిల్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తెలంగాణ ఉద్యమకారుడు

# పున్నం రవి పుట్టినరోజు వేడుకలు



రేగొండ, (శుభోదయం న్యూస్ ): న్యూస్ రేగొండ మండలంలో తెలంగాణ ఉద్యమకారుడు పున్నం రవి పుట్టినరోజు వేడుకలు మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. మండలంలోని రంగయ్యపల్లి గ్రామానికి పున్నం రవి తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాటాలు చేశాడు. కాగా ఆయన పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ యూత్ నాయకులు మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన వేడుకల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై పున్నం రవితో కేక్ కట్ చేయించారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తో పాటు, పలువురు కాంగ్రెస్ నేతలు పున్నం రవికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ గూటోజి కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్పకాల నరసయ్య, నాయకులు రాజు, బ్రహ్మం, కిరణ్, తరుణ్, సురేందర్, కార్తీక్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 8న గోదావరిఖనిలో జరిగే ఐ. ఎఫ్. టి. యు. ప్రాంతీయ సదస్సును విజయవంతం చేయండి




రామగుండం: సెప్టెంబర్05, (శుభోదయం న్యూస్) : గోదావరిఖని ఐఎఫ్టియు కార్యాలయంలో రెండు భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్ టి యు) సమావేశం జాయింటు గా నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి లో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ, మరో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టీ యు) జిల్లా నాయకులు ఈదునూరి రామకృష్ణ లు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి తెలంగాణ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లో బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను అమలు చేయొద్దు. అలాగే మూడు క్రిమినల్ లాస్ ను బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చింది ఇవి బ్రిటిష్ నల్ల చట్టాల లాగా ఉన్నాయి అన్నారు. దేశంలో ప్రభుత్వ రంగ పరిశ్రమల్లో పనిచేసే అవుట్ సోర్సింగ్ కార్మికులకు నెలల తరబడి వేతనాలు చెల్లించని దౌర్భాగ్య పరిస్థితి నేడు దేశంలో ఉంది. ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటి కరణ చేసి ఔట్సోర్సింగ్ ఉద్యోగులను నియమించి, అవుట్ సోర్సింగ్ కార్మికులకు కార్మిక చట్టాలను అమలు గాకుండా అడ్డుకోవడం కొరకు మాత్రమే నాలుగు లేబర్ కోడ్స్ ను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చింది. భారతదేశానికి కోట్లాది రూపాయల లాభాలను తీసుకువచ్చే రైల్వే, బ్యాంకింగ్, ఎల్ ఐ సి, కోల్ ఇండియా, ఓడరేవులు, విమానయానం తో పాటు మినీ రత్న, మహారత్న ,నవరత్న, బిరుదులు పొందిన ప్రభుత్వ రంగ సంస్థల ను కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పడం కోసం మోడీ ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేస్తుంది. ఈ ప్రయత్నాలను భారతదేశ కార్మిక వర్గం తిప్పి కొట్టాలి. ఢిల్లీలో రైతాంగం తరహా పోరాటాలు చెయ్యాలి అన్నారు. దేశంలో లక్షలాది మంది అసంఘటిత రంగం కార్మికులు అతి తక్కువ వేతనాల తో పనులు చేస్తున్నారు. ఈ కార్మికుల వేతనాలు పెంచడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందుతున్నాయి. కనుక భారత కార్మిక సంఘాల సమాఖ్య ( ఐ ఎఫ్ టి యు) రెండు రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా సెప్టెంబర్ 8న. ఆదిత్య హోటల్ మార్కండేయ కాలనీ. గోదావరి ఖనిలో ప్రాంతీయ సదస్సు జరగబోతుంది. ఈ సదస్సుకు ఐ ఎఫ్ టీ యు జాతీయ ఉపధ్యక్షులు బి ప్రదీఫ్,జాతీయ ప్రధాన కార్యదర్శి టీ శ్రీనివాస్,అలాగే మరో ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఎం శ్రీనివాస్, పాల్గొంటారు. కనుక ఈ ప్రాంతీయ సదస్సులో జిల్లా లో ఉన్న సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తుంది. ఈ జాయింట్ సమావేశం లో రెండు భారత కార్మిక సంఘాల సమాఖ్య ( ఐ ఎఫ్ టి యు) నాయకులు ఈ నరేష్, జి మల్లేశం, బి అశోక్, చిలుక శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా

## ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

### ముఖ్య అతిథులకు రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం (జగన్)



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్): గాజువాక నియోజకవర్గం.కూర్మాన్నపాలెం, వడ్లపూడి నిర్వశిత కాలనీ కణితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.సూర్య ప్రకాష్ రావు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతులు మీదగా ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు




అందుకున్నారు. విద్యా రంగంలో వారి అంకితభావం, మరియు విద్యార్థుల విజయానికి చేసిన కృషికి గాను ఈ అవార్డు వారికి ప్రదానం చేయబడింది.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని, స్థానిక కార్పొరేటర్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాథం ఆయన్ని ప్రత్యేకంగా సన్మానించారు. ముందుగా దుస్సాలువ తో సన్మానించి




జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల పాత్ర సమాజ నిర్మాణంలో ఎంతో కీలకమని, వారు చూపిన అంకితభావం ప్రతి ఒక్కరికీ ఆదర్శం అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సమాజానికి చూపుతున్న మార్గదర్శకత్వం పట్ల అందరూ కృతజ్ఞతతో ఉండాలని, విద్యలో ఉన్నత ప్రమాణాలు సాధించడానికి వారికి ప్రోత్సాహం అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు రాజన్ రాజు, కాంద్రేగుల శ్రీనివాస్ నాయుడు,కణితి ఈశ్వరరావు, జాన్ రమేష్, రాజు, కళ్యాణ్ చక్రవర్తి, స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వేపల్లి జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం




సిద్ధవటం, సెప్టెంబర్ 5, (శుభోదయం న్యూస్): డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జీవితం మనకు ఏ పనిలోనైనా నిబంధన కలిగి ఉండాలని పాఠశాల చెపుతుంది ఆయన జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని ప్రధానోపాధ్యాయులు నాగమణి రెడ్డి తెలిపారు గురువారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా 11వ బెటాలియన్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు నాగమణి రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమంలో పలు ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణ గురించి తన గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేశారు ఉపాధ్యాయులు సమీర్ భాష మాట్లాడుతూ భారతరత్న సర్వేపల్లి రాధాకృష్ణ అడుగుజాడల్లో ప్రతి ఉపాధ్యాయుడు నడవాలని పిలుపునిచ్చారు ఇంగ్లీషు ఉపాధ్యాయులు అందరూ మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# గణేష్ నిమజ్జనం సమిష్టి కృషితో విజయవంతం చేద్దాం



సిద్ధవటం, (శుభోదయం న్యూస్ ):సిద్ధవటం మేజర్ గ్రామపంచాయతీ హై లెవెల్ వంతెన పై జరిగే వినాయక నిమజ్జన కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సమిష్టి కృషితో పని చేద్దామని గురువారం మండల అభివృద్ధి కార్యాలయం సభా భవనంలో జరిగిన సమాజంలో మండల అభివృద్ధి అధికారి జవహర్ బాబు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ మురాద్వాలీ సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణంరాజు నాయక్ ఎస్సై చిరంజీవి ఎలక్ట్రిసిటీ ఏఈ జయచంద్ర ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మానస, వైద్య సిబ్బంది వీఆర్వోలు, పంచాయతీ సెక్రటరీలు వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణంరాజు నాయక్ మాట్లాడుతూ గత ఏడాది నిమజ్జనానికి500 గణేష్ విగ్రహాలు వచ్చాయని ఈసారి నిమజ్జన కార్యక్రమంలో గణేష్ విగ్రహాలు పెరిగే అవకాశం ఉందని గణేష్ విగ్రహాలు పెట్టిన చోట కమిటీ సభ్యులు బాధ్యతగా వ్యవహరించి గ్రామంలో ఎటువంటి సమస్య లేకుండా చూడాలని మైకు పరిమిషన్ ఉన్నవారు ఉదయం 4 నుండి, రాత్రి 8 గంటల వరకు మాత్రమే ఉపయోగించుకోవాలని ఇతరులకు ఇబ్బంది పెట్టకుండా ప్రశాంతత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరపాలని గణేష్ నిమజ్జనం రోజు వచ్చే వాహనదారుడు కచ్చితంగా వాహన పత్రాలు మరియు వెహికల్ నెంబరు కరెక్ట్ గా ఉండాలని పరిమితి మించి భక్తులను తీసుకురాకూడదని మండల పరిధిలో



ఉన్న విగ్రహాలు ప్రతి ఒక్కరూ నిమజ్జనానికి ఇక్కడికే రావాలని ముఖ్యంగా వెంకటాయపల్లె, లింగంపల్లి కడ పాయపల్లె పలు పల్లె ప్రాంతాల్లో ఉన్న విగ్రహాలు ప్రతి ఒక్కరికి ఇక్కడికి రావాలని ఎక్కడపడితే అక్కడ నిమజ్జనం చేయకూడదని అటువంటి వారిపై నిమజ్జనం అయిపోయాక కేసులు నమోదు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు ఒంటిమిట్ట మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామపంచాయతీ గణేష్ విగ్రహాలు సిద్ధవటం కు రావాలని బద్వేలు అట్లూరు నుండి వచ్చే గణేష్ విగ్రహాలు సూచించబడిన పాయింట్లో నిమజ్జనం జరపాలని మాధవరం ఒంటిమిట్ట నందలూరు కడప నుండి వచ్చే గణేష్ విగ్రహాలు ఏర్పాటుచేసిన ప్రదేశాల్లో నిమజ్జనం చేయాలని పిల్లలను ఎవరు కూడా తీసుకురాకూడదని గతంలో జరిగిన కొన్ని సంఘటన దృష్టిలో పెట్టుకొని జాగ్రత్త వహించాలని అన్ని శాఖల ఉద్యోగస్తులు ప్రతి ఒక్కరు ఒక టీం గా ఏర్పడి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు మండల తాసిల్దార్ మాట్లాడుతూ నిత్య పూజ కోన లో జరిగిన ఉత్సవాలు అందరూ సమిష్టి కృషితో పనిచేసి విజయవంతం చేశారని అదేవిధంగా అందరూ కలిసిమెలిసి పనిచేసి భక్తులకు అన్ని విధాలుగా సహకరించాలని అన్నారు.

# వరద ముప్పులో ఉన్న పంచాయతీలను ఆదుకున్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్ ): బాపట్ల జిల్లా బాపట్ల పట్టణంలోని జనసేన పార్టీ దివ్యాంగుల జనసైనికుడు గోగన ఆదిశేషు మాట్లాడుతూ ఈరోజు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా డాక్టర్. సర్వేపల్లి రాధాకృష్ణ గారి జయంతి సందర్భంగా భారతదేశంలో ఉన్న ఉపాధ్యాయులందరూ కూడా శుభాకాంక్షలు తెలియజేయడమైనది. ఎ.న్డీ.ఏ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారిని ఇద్దరు ప్రజలు ఎన్నుకున్నందుకు గత వారం రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే విజయవాడ గుంటూరులో వరద విపత్తు వచ్చినందుకు అనుభవాలు చంద్రబాబు నాయుడు ఆయన తెలివితేటలతో ప్రజలను కాపాడుకున్నాడు అదేవిధంగా ఉపముఖ్యమంత్రి మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు శ్రీ. కొణిదల పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కోటి రూపాయలు తెలంగాణ రాష్ట్రానికి కోటి రూపాయలు ఇచ్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వరద ముంపులో పడిన 400 పంచాయతీలకు నాలుగు కోట్ల రూపాయలు ఇచ్చి గత 50 సంవత్సరాల నుంచి కూడా పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా చేసిన ఏ ఒక మంత్రి చేయని సహాయం ఎ.న్డీ.ఏ కూటమి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ సహాయంచేసి ఉన్నాడు చంద్రబాబు నాయుడుని పవన్ కళ్యాణ్ గారిని రాష్ట్ర ప్రజలు ఎన్నుకున్నందుకు వారిద్దరూ రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ ఉన్నారు.

# శ్రీ సాయి హై స్కూల్ నందు ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు



సిద్ధవటం, (శుభోదయం న్యూస్ ): సిద్ధవటం శ్రీ సాయి హై స్కూల్ నందు గురుపూజోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. పాఠశాల కరస్పాండెంట్ పోలు వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి జన్మదినాన్ని మనం ప్రతి సంవత్సరం గురుపూజోత్సవం గా జపుపుకుంటున్నామని తెలిపారు, సమాజంలో నైతిక విలువలు,క్రమశిక్షణ లోపిస్తున్నాయని విద్యార్థులను భావిభారత





పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు. ఉపాధ్యాదినోత్సవ సందర్భంగా ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు ఆటల పోటీలను నిర్వహించి వారికి బహుమతులను అందజేశారు. ప్రతి సంవత్సరం మా పాఠశాల లోని ఉపాధ్యాయుల నడవడిక, ప్రతిభ ఆధారంగా ఉత్తమ ఉపాధ్యాయులు గా ఎన్నుకొని వారిని ప్రోత్సహించడం జరుగుతుంది, విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులుగా మారి(వేషధారణ) పిల్లలకు పాఠాలను బోధించారు. ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాఠశాల యాజమాన్యాన్ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రేవతి దేవి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు చిరస్మరణీయం

## శ్రీ శారద హై స్కూల్ కరస్పాండెంట్ సనత్ కుమార్



తనకల్లు, (శుభోదయం న్యూస్): శ్రీ శారద విద్యా మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ సనత్ కుమార్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినం ను ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటామని ఆయన అన్నారు. ఆయన మాట్లాడుతూడా. సర్వేపల్లి రాధాకృష్ణన్ సెప్టెంబర్ 5, 1888 మద్రాసులో తిరుత్తణి లో సర్వేపల్లి



వీరాస్వామి,సీతమ్మ దంపతులకు జన్మించారు. రెండు పర్యాయాలు ఉపరాష్ట్రపతి పదవి చేపట్టి, తరువాత రాష్ట్రపతిగా ఒక పర్యాయం పదవిని చేపట్టిన మహనీయులు శ్రీసర్వేపల్లి రాధాకృష్ణన్ .గురువు మరో రూపమే సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు. ప్రపంచంలో తల్లిదండ్రుల తర్వాత మొదటి స్థానం గురువులకే దక్కుతుంది ఆయన జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. భావిభారత పౌరులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే కాబట్టి వారిని గౌరవించడం అంటే దేశాన్ని గౌరవించడం అవుతుంది. సర్వేపల్లి రాధాకృష్ణన్ తత్వ శాస్త్రంలో డాక్టరేట్ పొందిన మహనీయులు. భారత రత్న ప్రవేశపెట్టిన తొలి సంవత్సరంలోనే భారతరత్న అవార్డు పొందిన మహనీయుడు. ఈయన 17- 4 -19 75 స్వర్గస్తులైనారు. ఇటువంటి మహనీయులను ఎల్లవేళలా స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని పాఠశాల ప్రిన్సిపాల్ సిద్ధారెడ్డి కోరారు.కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ వైస్ చైర్ పర్సన్ శ్రీవాణి, ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్, మరియు ఉపాధ్యాయులు రవి బాబు, శ్రీనివాసులు, సుజాత, శివారెడ్డి, నూర్ మొహమ్మద్,నజీర్, రమామని మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనం జరిగే ప్రాంతాన్ని పరిశీలించిన సిఐ భీమా నాయక్, ఈవో బ్రహ్మానంద రెడ్డి



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరులో ఏడవ తేదీ నుంచి ఐదు రోజులపాటు పూజలు అందుకునే గణనాధుల నిమజ్జనం కార్యక్రమం వైభవంగా మేళ తాళాలతో భాజ భజంత్రీలతో జరపడం పామూరులో ఆనవాయితీగా జరుగుతుంది. ఈ సందర్భంగా గణేష్ ల నిమజ్జనం కార్యక్రమం కొరకు ముందుగానే నిమజ్జనం చేసే చెరువు ప్రాంతాన్ని స్థానిక నాయకులతో కలిసి పరిశీలించి పంచాయతీ సిబ్బందికి, నాయకులకు తగు జాగ్రత్తలు సూచించిన పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్, పంచాయతీ ఈవో బ్రహ్మానంద రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిమజ్జనం సమయంలో మత్తు పదార్థాలు, మద్యపానం సేవించి కార్యక్రమంలో పాల్గొనవద్దని పట్టణ ప్రజలకు వారు సూచించారు. ముఖ్యంగా నిమజ్జనం రాత్రి వేళల్లో జరుగుతున్నందున పూర్తి స్థాయిలో యంత్రాంగం ,గజ ఈతగాళ్లు తో చెరువు ప్రాంతం మొత్తం ప్రభుత్వ యంత్రాంగం గుప్పెట్లో ఉండాలని సూచించారు. విద్యుత్తు, జనరేటర్లు అందుబాటులో ఉంచుకొని నిమజ్జనం కార్యక్రమం పూర్తి చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్, ఈవో బ్రహ్మానందరెడ్డి, జి రత్న కుమార్, మెంటా నరసింహారావు, సరాబు చంద్ర, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వసతుల లేమితో అల్లాడి పోతున్న గిరిజన గురుకుల పాఠశాల మరియు కాలేజీ విధ్యార్థులు



వై పాలెం, (శుభోదయం న్యూస్): గిరిజన గురుకుల పాఠశాల మరియు జూనియర్ కాలెజ్ లలోని వసతి గ్రృహల్లో మౌలిక వసతులు కరువుయ్యాయని, వసతులు లేక ఆ భవనాల్లో విద్యార్థులు నలుగుతున్నాపరిస్దితి దారుణంగా ఉందని తెలుస్తుంది. యర్రగొండపాలెం మండలంలోని మిల్లంపల్లి పంచాయితీలో ఉన్న ప్రభుత్వ భాలుర గిరిజన సంక్షేమ గురుకులంలో చదువుతున్నా 250 మంది పాఠశాల విధ్యర్దులు 150 మంది ఇంటర్మీడియట్ చదువుతున్న విధ్యర్దులు వసతుల లేమితో అల్లాడి పోతున్నారు. తాగే నీరు దేవుడెరుగు, స్నానాలను అచారించే నీరులేక వారంరోజులుగా స్నానాలు చెయక అల్లాడి ఆకులు మెస్తున్నారు. ఇంటర్ చదివే



చాలామంది విధ్యార్దులు వసతుల లేములతో చదివే ఈ చదువులు మాకొద్దుఅంటూ తమ సర్టీఫికెట్లను తీసుకొని వెళ్ళిపోయే పరిస్దితి ఉందంటున్నారు. ఇక పాఠశాలలో చదివే గిరిజన విధ్యార్దులు భోజనంలోకి సరియైన కూరలు ఉండటం లేదని, అన్నంలో రాళ్ళు వస్తున్నాయని, వారానికి రెండు రోజులు ఇచ్చే చికెన్ నెలరోజులుగా ఇవ్వడం లేదని మొరపెడుతున్నారు, అదేవిధంగా రోజు అరటి పండు ,గుడ్డు ఇవ్వవలసి ఉన్నా అరటి పండు మాత్రం ఇవ్వడం లేదని తెలిపారు . ఈవిషయంపై శుభోదయం ఆరాతీస్తే ప్రిన్స్ పాల్ పెద్దిరాజు




నేను కొత్తగా చేరి ,రెండు రోజులు అవుతుందని గతప్రిన్స్ పాల్ హయాంలో జరిగిన తప్పిదాలకు నేనేల భాధ్యుడను అవుతానని తెలిపారు. ఈవిషయంలో విధ్యార్దులు విలేఖరులతో పలువిషయాలను చెప్పుకొచ్చారు. తిండిసంగతి సరే ఉదయం లేస్తే ముఖాలు కడుక్కోవడానికి స్నానాలను అచరించేందుకు నీళ్ళు వసతి లేదని వారం రోజులుగా స్నానాలను చెయలేదని తెలిపారు. గిరిజన పాఠశాలకు 3 గొట్టపు భావులున్న రెండు భావులు పూర్తిగా అడుగంటి పోయాయని ,ఒకటి మాత్రం అప్పుడప్పుడు పనిచెస్తుందని తెలిపారు, గ్రామ పంచాయితీ వారు అందించే రోజుకు రెండు ట్యాంకిల నీళ్ళతోనే నెట్టు కొస్తున్నట్లు సదరు ప్రిన్స్ పాల్ అంటున్నారు. వసతుల లేములతో జైలుకన్నా హీనంగా గిరిజన గురుకుల హాస్టల్స్ ఉన్నాయని . ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాష్ట్రంలోని గురుకుల పాఠశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, గిరిజన విధ్యార్దుల తల్లి తండ్రులు కోరుతున్నారు.

# కేటీఆర్ స్కూల్లో గురుపూజోత్సవ వేడుకలు



కనిగిరి ఆర్సి ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):స్థానిక కేటీఆర్ స్కూల్లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజున పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ చైర్మన్ కుందురు తిరుపతి రెడ్డి , కరస్పాండెంట్ సూర రఘురామి రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ గురువు అంటే అజ్ఞానం అనే అంధకారాన్ని పోగొట్టి జ్ఞానమనే జ్యోతిని వెలిగించేవారు. అలాగే పిల్లల యొక్క భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందని గుర్తు చేశారు. రఘురాం రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలను గురించి, తల్లిదండ్రుల తర్వాత అంత గొప్ప స్థానం గురువుదని పేర్కొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు గురువుల గురించి గొప్పగా ప్రసంగించారు. టీచర్స్ డే సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు కొన్ని ఆటల పోటీలు నిర్వహించారు. అందులో గెలుపొందిన వారికి కరస్పాండెంట్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమానికి విద్యార్థిని విద్యార్థులు టీచర్స్ అలాగే తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న వారందరి గౌరవించుకునే రోజు గురుపూజోత్సవం

## రిటైర్ ప్రిన్సిపాల్ సీనియర్ ఫిజిక్స్ ఫ్యాకల్టీ శ్రీ కె వి ఆర్ జి శర్మ




బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 5 : బాపట్ల జిల్లా బాపట్ల శ్రీ భావపురి కోచింగ్ సెంటర్ నందు ఈరోజు ప్రిన్సిపాల్ ఆవుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన గురుపూజోత్సవం భారత రత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సాల్వేషన్ ఆర్మీ విలియం బూత్ జూనియర్ కాలేజీ రిటైర్ ప్రిన్సిపాల్ సీనియర్ ఫిజిక్స్ ఫ్యాకల్టీ శ్రీ కె వి ఆర్ జి శర్మ గారు ..తమ ప్రసంగం లో ఒక టీచర్ , తత్వవేత్త, విద్యా వేత్త, ఉపరాష్ట్రపతి రాష్ట్రపతి గా తమ సేవలను అందించి భారతదేశ కీర్తిప్రతిష్టలు ను పెంపొందించిన గొప్ప మేధావి సర్వేపల్లి రాధాకృష్ణన్ అని శ్రీ శర్మ గారు అన్నారుఆదర్శవంతమైన ఉపాధ్యాయ వృత్తి లో ఉన్న వారందరినీ గౌరవించుకునే రోజు తమ పుట్టినరోజు నాడు భారత జాతి జరుపుకునే విధంగా సూచించిన ఆయన ను స్మరించుకోవడం గొప్ప అవకాశం అని టెట్ పరీక్ష లకు శిక్షణ పొందుచున్న ఉద్యోగార్ధులు రత్న కీర్తన తెలిపారు ఆయన ను ఆదర్శంగా తీసుకుని అందరూ ఉద్యోగాలు సాధించడమే ఆయన కు మనం అందించే ఘనమైన నివాళి అని ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు తెలిపారు కార్యక్రమం లో సోషల్ ఫ్యాకల్టీ మాణిక్య రావు, మరకతవల్లి, దేవిక మేడం,హసినాబి వివిధ జాబ్స్ కు శిక్షణ పొందుచున్న విద్యార్థులు పాల్గొన్నారుధన్యవాదాలతో నమస్కారం ఆవల వెంకటేశ్వర్లు,ప్రిన్సిపాల్, శ్రీ భావపురి కోచింగ్ సెంటర్ బాపట్ల

# గర్భవతులకు నిరంతర వైద్య పర్యవేక్షణ అవసరం - వైద్యాధికారి




బిట్రగుంట, (శుభోదయం న్యూస్): తొలిసారి గర్భంధరించినబాలికలకు నిరంతర వైద్యపర్యవేక్షణ అవసరమని, వైద్యపరీక్షలతోపాటు బలమైన పౌష్టికాహారం తీసుకోవలసిన అవసరంఉందని కోవూరుపల్లి వైద్యాధికారి జిహారిక అన్నారు. బోగోలుమేజరుపంచాయతీ చెంచులక్ష్మి పురంలోని అంగనవాడికేంద్రంలో గురువారం ఐసిడిఎస్ పర్యవేక్షణఅధికారి కోటేశ్వరిఆధ్వర్యంలో నిర్వహించిన పౌష్టికాహారమాసోత్సవ కార్యక్రమంలో ఆమె తమసిబ్బందితోకలిసి పాల్గొన్నారు. పలువురుగర్భవతులకు సీమంతాలునిర్వహించిన అనంతరం ఆమె వారితోమాట్లాడుతూ ప్రభుత్వం లక్షలరూపాయలు వెచ్చించి అంగన్వాడీలద్వారా గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నదని బిడ్డకడుపులోఉన్నప్పటినుండి ప్రసవం అయ్యేంతవరకు అంగన్వాడి, ఆశాల సూచనలుపాటిస్తూ తక్కువ ఖర్చుతో పరిసరాలలోలభించే ఎక్కువపోషకవిలువలు కలిగిన ఆకుకూరలు చిరుధాన్యాలు పండ్లు తీసుకోవాలన్నారు వై కార్యక్రమంలో వైద్య సిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు గర్భవతులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## దగదర్తి,బిట్రగుంటపోలీసు స్టేషన్ లను సందర్శించిన యస్పి జికృష్ణకాంత్



ట్రగుంట, (శుభోదయం న్యూస్): దగదర్తి, బిట్రగుంట పోలీసుస్టేషన్లను గురువారం జిల్లా యస్పి జి.కృష్ణకాంత్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయా స్టేషన్ లపరిధులు, భౌగోళికస్థితిగతులు, పరిసరాలను, మ్యాప్స్, చార్ట్ లను, స్టేషన్స్ పరిధిలోఉన్న హైవేనేర, మరియు శాంతిభద్రతల పరిస్థితులను, పరిశీలించిన యస్పిపోలీస్ స్టేషన్ లలోని , రిసెప్షన్, సెంట్రిలనుపరిశీలించి, సిడి ఫైల్స్, స్టేషన్ రికార్డ్స్ అప్డేట్ చేయాలనిఆదేశాలుజారీ చేశారు.వినాయకచవితిపండుగ సందర్భంగా ఆయాగ్రామ పెద్దలతో సమావేశంనిర్వహించి శాంతిభద్రతలకు ఇబ్బందికలగకుండా,ప్రశాంతంగా నిర్వహించుకునేలా చూడాలని, ముందు జాగ్రత్త చర్యలుచేపట్టా లని ఆదేశించారు.సెప్టెంబర్ 14 న జరగనున్న నేషనల్ లోక్ అదాలత్ ను కక్షిదారులకు నోటీసులు జారీ చేయాలని, వారుసద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు.బాణసంచా తయారీ కేంద్రాలు, స్టోరేజ్ గోడౌన్స్, దుకాణాలు లైసెన్స్ కలిగి ఉన్నారాలేదా? తనిఖీ చేయాలని, పరిసర ప్రాంతాల భద్రతాపరమైనప్రామాణికలను పాటిస్తున్నారా లేదా క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అగ్ని నిరోధక సిలెండర్లు, పొడి ఇసుక, నీరు అందుబాటులో ఉండేలా ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ తప్పనిసరిగా పాటించేలా చూడాలని, అతిక్రమిస్తే కేసులు నమోదు చేసికఠినచర్యలుతీసుకోవాలనిఆదేశాలు జారీ చేశారు.పోలీసు స్టేషన్ సిబ్బంది యొక్క యోగ క్షేమాలు అడిగి, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని వారి యొక్క గ్రీవెన్స్ ను అడిగి, అప్రమత్తంగావిధులునిర్వహించాలనిసూచించారు.దర్యాప్తులో ఉన్న కేసులలో సత్వరమే దర్యాప్తు పూర్తిచేసిబాధితులకు న్యాయం చేయాలని,సదరు కేసులలో తగిన సూచనలు సలహాలు ఇచ్చారు.పై సందర్శనలో కావలిడీఎస్పీ వెంకటరమణ,సిఐ పాపారావు,దగదర్తి యస్ఐ జంపానికుమార్ సంబంధిత పోలీస్అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## రాయలసీమ వాటర్ ప్రాజెక్ట్ మరియు ప్రకృతి వ్యవసాయ పంటలను పర్యవేక్షణ చేసిన ఏపీ ఎఫ్ నిఖిల్




తనకల్లు, (శుభోదయం న్యూస్): సత్య సాయి జిల్లా కదిరి నియోజకవర్గం తనకల్లు మండలం రాయలసీమ వాటర్ ప్రాజెక్ట్ పర్యవేక్షణ లో భాగంగా ఏపీ ఎఫ్ నుండి నిఖిల్. వాసన్ సంస్థ నుండి చంద్రశేఖర్. జన జాగృతి సంస్థ నుండి బలరాం. శ్రీనివాసులు రెడ్డి.గౌండ్లపల్లి గ్రామంలో బీడు భూములలో చిరుధాన్యాలు సాగు చేసిన ప్రకృతి వ్యవసాయం సజ్జ పంటను చూడటం జరిగింది అలాగే రైతులతో మాట్లాడటం జరిగింది తర్వాత ద్రవ జీవామృతం. ఏటీఎం మోడల్స్ చూడటం జరిగింది అదేవిధంగా పెద్దపల్లి లో జన జాగృతి సంస్థ సీఈవో బలరాం. మరియు శ్రీనివాసులు రెడ్డి. మాట్లాడుతూ వాటర్ ఎలా వాడుకోవాలి వాటర్ షేరింగ్ గురించి రైతులకు ఎలా వాడుకోవాలి రాయలసీమ వాటర్ ప్రాజెక్ట్ లో19 గ్రామాలలో ఏ పంట కూడా ఎండి పోకుండా సిఆర్పిలు రైతులకు అవగాహన కల్పించాలి అదేవిధంగా సమస్త సీఈఓ బలరాం మాట్లాడుతూ చిరుధాన్యాలు వేయడం వల్ల రైతులకు మంచి పౌష్టిక ఆహారం లభిస్తుంది అదేవిధంగా రైతులు ఒక ఎకరా కూడా బీడు భూములు లేకుండా ఏదో ఒక్క పంట విధానం సాగు చేయాలి అని అన్నారు ఈ సమావేశంలో ఏపీ ఎఫ్ నిఖిల్. వాసం సంస్థ చంద్రశేఖర్. జన జాగృతి సీఈవో బలరాం. జన జాగృతి సమస్త వారు రైతులు పాల్గొన్నారు అదేవిధంగా అజీమ్ ఫౌండేషన్ నిఖిల్ మాట్లాడుతూ పెద్దపల్లిలో జన జాగృతి సంస్థ వారు ఆధ్వర్యంలో సిఆర్పి లకు పంట విధానం ఏ విధంగా ముందుకు తీసుకెళ్తారు అదేవిధంగా 19 గ్రామాలలో మొత్తం రైతులందరూ ఈ నాలుగు ఏళ్లలో పంట మొత్తం పకృతి వ్యవసాయం రంగంలోకి తీసుకురావాలని తెలియజేశారు అదేవిధంగా అజీమ్ ప్రేమ్ జీ నిఖిల్ . వాసన్ సమస్త చంద్రశేఖర్ .మాట్లాడుతూ ఇన్ని రోజులు రైతులు రసాయన మందులు భూమికి ఎక్కువ మందులు కొట్టడం వల్ల ఇప్పుడు భూమికి ఎక్కడ కూడా సారవంతం లేదు అందువలన తనకల్లు మండలంలో 19 గ్రామాలు రాయలసీమ వాటర్ ప్రాజెక్ట్ లో కీ తీసుకోవడం జరిగింది ఈ గ్రామంలో రైతులు ప్రతి ఒక్కరూ పంటలు పకృతి వ్యవసాయం లోకి తీసుకురావాలి అని వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో. జన జాగృతి సంస్థ వారు సీఈఓ బలరాము. శ్రీనివాసులు రెడ్డి. సీఆర్పీలు అదేవిధంగా గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది

## సత్యసాయి త్రాగునీటి సరఫరా కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలి

### శ్రీ సత్య సాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్



కదిరి,(శుభోదయం న్యూస్ ):సత్యసాయి త్రాగునీటి సరఫరా కార్మికుల జీతాలు వెంటనే చెల్లించాలని శ్రీ సత్య సాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ గత ఆరు నెలలుగా కార్మికులకు ప్రభుత్వం వేతనాలు ఇవ్వలేదన్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 600 మంది కార్మికులు సత్య సాయి త్రాగునీటి సరఫరా విభాగంలో పనిచేస్తున్నారన్నారు. అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఫలితం లేకపోయిందన్నారు. వేతనాల ఇవ్వకుంటే కార్మికుల కుటుంబాలను ఎలా పోషించుకుంటారని ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజల నీటి కొరత తీర్చడానికి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు.కార్మికులకు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత ఇతర సౌకర్యాలను కల్పించాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వారికి జీతం ఏమాత్రం సరిపోదన్నారు.తక్షణమే వేతనాలు పెంచి పెండింగ్ లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలన్నారు. ప్రభుత్వంవెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నమన్నారు.

# ప్రతి మనిషి విజయం వెనుక గురువులుంటారు

### హరీష్ స్కూల్స్ వారి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట



కదిరి, (శుభోదయం న్యూస్ ):సమాజంలో ఎంతోమందిని ఉన్నత పౌరులుగా తీర్చిదిద్ది వారి బంగారు భవిష్యత్తుకు అహర్నిశలు శ్రమించే గురువే ప్రత్యక్ష దైవమని స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం కదిరి మండలంలోని కుమ్మరవాండ్లపల్లిలో వున్న హరీష్ స్కూల్స్ వారి స్పేస్ కళాశాలలో మానసధార సేవా సమితి వ్యవస్థాపకులు యం.యస్. ప్రశాంత్, హరీష్ స్కూల్ ప్రిన్సిపాల్ యం.యస్. కిరణ్ ల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంటతో పాటు మాజీ ఎమ్మెల్యే కడపల మోహన్ రెడ్డి, ఆయన సతీమణి డాక్టర్ పద్మిని, బీజేపీ మాజీ ఎం.ఎస్. పార్థసారథి, జనసేన పార్టీ కదిరి నియోజకవర్గ ఇంచార్జ్ భైరవ ప్రసాద్ లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 53 సంవత్సరాల క్రితం కర్నాటక రాష్ట్రం మైసూర్ కి చెందిన పద్మ, శ్రీనివాస్ దంపతులు కదిరి పట్టణంలో మొట్ట మొదటిసారిగా హరీష్ పాఠశాల ప్రారంభించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ పాఠశాలలో చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు దేశ, విదేశాల్లో ఐఏఎస్, ఐపిఎస్, డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లు, రాజకీయ నాయకులు తదితర పెద్దపెద్ద రంగాల్లో స్థిరపడ్డారన్నారు. చీకటిలో మగ్గుతున్న ఎంతోమంది పేద విద్యార్థుల జీవితాల్లో



వెలుగులు నింపిన విద్యాసంస్థ హరీష్ పాఠశాల అని కొనియాడారు. చదువుతో పాటు క్రమశిక్షణకు మారుపేరు హరీష్ పాఠశాల అన్నారు. కాగా భారతీయ సంస్కృతిలో గురువు స్థానం ఎంతో విశిష్టమైనదని, గౌరవప్రదమైనదని, ప్రతి విద్యార్థి విజయం వెనుక ఉపాధ్యాయుల ప్రభావం ఎక్కువ ఉంటుందన్నారు. పిల్లల భవిష్యత్తును ముందుగా గుర్తించే వారు ఉపాధ్యాయులు మాత్రమే అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యతను వెలికి తీసి వారిని ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. చరిత్ర, ఇతిహాసాల్లో కూడా ప్రతి వ్యక్తి విజయం వెనుక వారిని ప్రేరేపించిన గురువుల ప్రధాన పాత్ర ఉంటుందని, వారితోపాటు వారి గురువులను కూడా మనం గుర్తు చేసుకోవడం జరుగుతుందన్నారు. జీవన శైలిని ఎవరు నేర్పిస్తారో వారిని గురువులుగా భావిస్తామని తెలిపారు. సమాజాన్ని ఉత్తమంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషిస్తున్నారని, పాఠశాల స్థాయి నుంచే పిల్లల్ని చెడు అలవాట్లు బారిన పడనీయకుండా, ఉత్తమ మార్గాల వైపు పయనించేలా తమ వ్యక్తిగత జీవితం, బోధనల ద్వారా కృషి చేయాలని వారు కోరారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి ప్రత్యేక స్థానం ఉందని...కొవ్వొత్తులా ఉపాధ్యాయులు తమ జీవితం ద్వారా ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారన్నారు. తమ వద్ద విద్యనభ్యసించే విద్యార్థులను ఉన్నత స్థానానికి తీసుకువచ్చేలా గొప్ప నాయకుడిగా ఈ సమాజంలో ఉపాధ్యాయులు ఉత్తమ సేవలు అందిస్తున్నారని తెలిపారు. సమాజంలో నాగరికతకు మూల కారణం ఉపాధ్యాయులని, ఉపాధ్యాయులు తమ బోధనలతో ఎంతోమంది జీవితాల్లో మార్పు తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. తరాలు మారుతున్న కొద్దీ పాఠశాల విద్యార్థుల మానసిక స్థితిలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయన్నారు. పిల్లల మానసిక స్థితిని దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తులో మరింత సున్నితంగా విద్యాబోధన చేయాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకుంటూ విద్యార్థులను భావిభారత ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కోరారు. మానసధార సేవా సమితి వ్యవస్థాపకులు యం.యస్. ప్రశాంత్ మాట్లాడుతూ తమ తల్లిదండ్రులు పద్మా, శ్రీనివాస్, పెద్దనాన్న నాగేంద్ర, తన సతీమణి సరిత పేర్ల మీద మానసధార సేవా సమితి ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే ఉపాధ్యాయులు దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు, గత ఏడాది మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు అవార్డులు ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఈ ట్రస్ట్ ద్వారా భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందాదుల్లా ఖాన్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## వరద బాధితుల సహాయం కోసం నేను సైతం అంటూ ముందుకు కదలిన....

### కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్



కనిగిరి ఆర్సి ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి పిలుపుమేరకు విజయవాడ లో ఇటీవల సంభవించిన వరదల కారణంగా నిర్వాసితులైన ప్రజల కోసం దద్దాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కనిగిరి వైసీపీ ఇన్చార్జి దర్గాలనారాయణ యాదవ్ ఆధ్వర్యంలో సుమారు 5000 మంది నిర్వాసితులకు పండ్లు 5 రకాలు, బ్రెడ్లు, పాలు, వాటర్ బాటిళ్లు, పులిహోర ప్యాకెట్లు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దద్దాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వైసీపీ ఇన్చార్జి నారాయణ యాదవ్ మాట్లాడుతూ జగనన్న ఆదేశాలతో వరద బాధితుల సహాయార్థం చిన్న సేవా కార్యక్రమం చేయడం



జరిగిందని అన్నారు జగన్మోహన్ రెడ్డి గారు ప్రజలకు నిరంతరం సేవ చేయాలనే వైసీపీలోని ప్రతి నాయకుడికి కార్యకర్తకి ప్రజలకు సేవ చేయాలని చెబుతుంటారని అన్నారు ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయంగా వరద బాధితుల కోసం ముందుకు రావాలని ఆయన కోరారు ఈ సందర్భంగా 43 వ డివిజన్ కార్పొరేటర్ కోటి రెడ్డి మాట్లాడుతూ దద్దాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కనిగిరి వైసీపీ ఇన్చార్జి నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో వరద బాధితుల కోసం సహాయం అందించడం అభినందనీయమని అన్నారు, వారి సేవలను ఇలాగే కొనసాగించాలని కోరారు ,ప్రజల కోసం సేవ చేయాలని పరితపించే మంచి వ్యక్తి దద్దాల నారాయణ యాదవ్ అని అన్నారు.కార్పొరేటర్ వారి బృందం సైతం ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజలందరికీ ఆహారం, పండ్లు ,పాలు ,అందించడం ఆనందదాయకమని అన్నారు ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లి సర్పంచి స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, వైసీపీ నాయకులు పొంకం (కత్తి) చిన్న యోగి, అల్లాటపల్లి ప్రసాద్ రెడ్డి,శ్రీనివాసులు రెడ్డి, ముఖుంద రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మల్ రెడ్డిపల్లి పంచాయతీలో ఈ క్రాపు పంట నమోదు పై అవగాహన కార్యక్రమం



తనకల్లు, (శుభోదయం న్యూస్): తనకల్లు మండలం పరిధిలోని మల్రెడ్డిపల్లి పంచాయతీ లో నడిమికుంటపల్లి లో రైతు ఈ క్రాపు పంట నమోదు చేసుకునే విధానం గురించి అగ్రికల్చర్ మెంతాజ్. పంటలు సాగు చేసిన రైతులు ఈ క్రాప్ పంట నమోదు చేసుకోవాలని వివరించారు అదేవిధంగా పంట విధానం నమోదు సకాలంలో నమోదు చేయాలన్నారు అగ్రికల్చర్ వారు ఈ క్రాఫ్ట్ పంట నమోదు చేసిన వేరుశెనగ. టమోటా . చెండుమల్లి . కాకర. మిరప పంటలను నమోదు చేయండి జరిగింది ఈ కార్యక్రమంలో జన జాగృతి సంస్థ వారు. అదేవిధంగా గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

## టంగుటూరులో పలుచోట్ల డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గురుపూజోత్సవ వేడుకలు!



టంగుటూరు, (శుభోదయం న్యూస్): భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 136వ జయంతి ఉత్సవాలు స్థానిక శరత్ శాతవాహన ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ చిత్రపటానికి ముందుగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా హై స్కూల్ సెక్రెటరీ శ్రీమతి రావూరి శ్రీ కల్పన మాట్లాడుతూ, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఈనాటి ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు ముందుకు వెళ్లాలన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాధా కృష్ణన్ జీవిత నేపథ్యాని గురించి ఆమె వివరిస్తూ, మొట్టమొదటిగా ఉపాధ్యాయునిగా జీవితాన్ని ప్రారంభించి బెనారస్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా విధులు నిర్వహించారన్నారు. భారతీయ ఈతాత్విక చింతనలో పాశ్చత్య తత్వాన్ని ప్రవేశపెట్టారని ప్రతీతి అన్నారు. ఆయన సేవా నిరతికి గుర్తుగా ప్రపంచ దేశాలు అనేక డాక్టరేట్ లను ప్రధానం చేసి సన్మానించాయని తెలిపారు. భారతదేశ ఉపరాష్ట్రపతిగా, రాజకీయవేత్తగా,



తత్వవేత్తగా రాజనీతిజ్ఞుడిగా, పేరుగాంచారన్నారు. అనేక తత్వ గ్రంథాలను రాయడం జరిగిందని శ్రీ కల్పన తెలిపారు. తదనంతరం స్కూల్ పూర్వ ఉపాధ్యాయునిగా, ప్రిన్సిపల్ గా, లీగల్ అడ్వైజర్ గా విధులు నిర్వహించిన కసుకుర్తి శ్రీధర్ కు ఉపాధ్యాయ సిబ్బంది శాలువా, పుష్పగుచ్చాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ రావూరి సతీష్ మరియు సంబంధిత ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొనడం జరిగింది..... శ్రీ పోతుల చెంచయ్య మెమోరియల్ జూనియర్ కాలేజీ ఆవరణంలో :- డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ జన్మదినోత్సవం సందర్భంగా, శ్రీ పోతుల చెంచయ్య మెమోరియల్ జూనియర్ కాలేజ్ ఆవరణంలో, గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ 136వ జన్మదినోత్సవ వేడుకలు జరిగాయి. ముందుగా ఉపాధ్యాయులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదనంతరం ప్రిన్సిపల్ తొట్టెంపుడి చక్రపాణి మాట్లాడుతూ, విద్యార్థినీ విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగితే జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని అన్నారు. కనుక క్రమ శిక్షణతో మెలగాలన్నారు. తదనంతరం విద్యార్థినీ విద్యార్థులు తమ గురువులకు పుష్పగుచ్చాలు ఇచ్చి శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంబంధిత ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.... భాష్యం హైస్కూల్లో :- టంగుటూరు భాష్యం హైస్కూల్లో డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణన్ 136వ జన్మదినోత్సవ వేడుకలు గురువారం జరిగాయి. ఈ కార్యక్రమంలో ముందుగా స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఖాదర్ బాషా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తదనంతరం ఖాదర్ బాషా మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## క్రీడాకారిణికి సూర్య శ్రీ ట్రస్టు 50 వేలు ఆర్థిక సాయం




ఒంగోలు, (శుభోదయం న్యూస్ ): సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీడాకారిణి రామ తులసి కి 50,000 వేల రూపాయలు ఆర్థిక సాయం ట్రస్ట్ సెక్రెటరీ షేక్ సర్దార్ భాషా, దోస్తీ ఫౌండేషన్ చైర్మన్ షేక్ మహబూబ్ చేతుల ద్వారా ఈరోజు ఒంగోలు సూర్య శ్రీ ట్రస్ట్ కార్యాలయం నందు అందజేయడం అయినది . ఈ సందర్భంగా ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు మాట్లాడుతూ ఒంగోలు ప్రగతి కాలనీలో నివసిస్తున్న ఆర్. రామ తులసి అథ్లెటిక్స్ మరియు వాలీబాల్ లో జిల్లా రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్స్ సర్టిఫికెట్లు సాధించి క్రీడల్లో బాగా రాణిస్తుంది ఈ నెల చివర్లో మలేషియాలో ఇంటర్నేషనల్ ఓపెన్ అథేల్ టి క్స్ నందు పాల్గొనెందుకు అవకాశం కలిగింది ఆర్థిక సంస్థ లేక ఇబ్బందులు పడుతున్న ఆమెకు సోషల్ మీడియా ద్వారా సూర్యశ్రీ ట్రస్ట్ సేవలు తెలుసుకొని ట్రస్ట్ సెక్రెటరీ సర్దార్ భాషను సంప్రదించగా మండవ మురళీకృష్ణ గారి ఆర్థిక సహకారంతో ఈరోజు 50 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటారు రామ తులసి మలేషియాలో అదెల్టిక్స్ పోటీలలో బాగా రాణించి మన దేశానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నత్తల శ్రీనివాసరావు ట్రస్ట్ లోని దివ్యాంగులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ ను కలిసిన సచివాలయం సిబ్బంది





కందుకూరు (శుభోదయం న్యూస్ ):కందుకూరు పట్టణం మున్సిపల్ కమిషనర్ గా కొర్రపాటి అనూష బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గురువారం మర్యాదపూర్వకంగా సచివాలయం సిబ్బంది తదితరులు



కమిషనర్ ను కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ అనూష మాట్లాడుతూ సచివాలయం సిబ్బందికి విధులు ఎలాంటి లోతుపాటు లేకుండా సక్రమంగా నిర్వహించాలని పలు సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ, వెల్ఫేర్ అసిస్టెంట్స్, మహిళ పోలీస్, తదితరులు పాల్గొన్నారు.

## బుడమేరు ఎఫెక్ట్.. కొల్లేరులో టెన్షన్

బుడమేరుకు గండ్లు పడడంతో.. విజయవాడను ముంచెత్తింది.. ఇప్పుడు గండ్లను పూడ్చే పనిలో ఏపీ ప్రభుత్వం నిమగ్నం కాగా.. క్రమంగా వరద కొల్లేరులోకి వెళ్లింది..దీంతో.. కొల్లేరు పరిసర ప్రాంతాల్లో టెన్షన్ మొదలైంది.. బుడమేరు కొల్లేరులోకి ప్రవహించడంతో చుట్టు పక్కల గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.. ఏలూరు నుండి కైకలూరు వచ్చే రహదారి మీదగా నీరు ప్రవహించడంతో ముందస్తుగా వాహనాలను నిలిపివేశారు పోలీసులు.. ఈ రాత్రికి కొల్లేరు వరద నీరు పెరిగే అవకాశం ఉందని అధికారుల అంచనా వేస్తున్నారు.. ఇప్పటికే కొన్ని గ్రామాలు నీట మునిగాయి.. కొల్లేరులోకి వరద రెండు అడుగుల మేర పెరిగితే భారీ నష్టం జరిగే అవకాశం ఉందంటున్నారు.. బుడమేరు కొల్లేరులోకి ప్రవహించడంతో కొల్లేరు ప్రజలతో పాటు చేపల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.. కొల్లేరుకి వరద పెరుగుతుండడంతో కొన్ని గ్రామాలకు వెళ్లే రహదారులు నీట మునిగాయా.. దీంతో.. ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.. పినుమాకులంక, నందిగామ లంక, ఇంగిలి పాక లంక , మణుగూరు. కోమటి లంక గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది..మరోవైపు.. బుడమేరుకు వరద పెరగటంతో వేల ఎకరాల్లో ఉన్న చెరువులకు ముంపు వాటిల్లే అవకాశం ఉంది అంటున్నారు.. వరద పెరిగితే 10 వేల ఎకరాల్లో చెరువులు నీట మునుగుతాయనే భయంతో వ్యాపారుల ఆందోళన నెలకొంది.. ఇప్పటికే పెనుమాక లంక, నందిగామ లంక, ఇండ్లు పాడు లంక, మనుగులూరు లంకకి రవాణా సంబంధాలు తెగిపోయాయి.. వరద ముంపు భయంతో చెరువుల చుట్టూ వలలు కట్టేందుకు నిర్వాహకులు సిద్ధం అవుతున్నారు.. ఇక, కొల్లేరులో నీటి మట్టం పెరుగుతోంది. కొల్లేరు సరస్సు అంతర్భాగంలో మూడు టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం ఉండగా.. తమ్మిలేరు, రామిలేరు, బుడమేరు వాగులతోపాటు కృష్ణ కాలువల్లో భారీ వరద కొల్లేరుకు చేరుతోంది. ఈ నీరంతా నేరుగా ఉప్పుటేరులో కలుస్తుంది.
భారీ వరదలతో లంక గ్రామాల చుట్టూ ఇప్పటికే పూర్తిగా నీరు చేరింది.
కొన్ని లంకలకు

# ఉపాధ్యాయులకు ఉత్తమ అవార్డులు అందించిన ఎమ్మెల్యే కందికుంట



కదిరి, (శుభోదయం న్యూస్):సమాజంలో ఎంతోమందిని ఉన్నత పౌరులుగా తీర్చిదిద్ది వారి బంగారు భవిష్యత్తుకు అహర్నిశలు శ్రమించే గురువే ప్రత్యక్ష దైవమని స్థానిక ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం కదిరి మండలంలోని కుమ్మరవాండ్లపల్లిలో వున్న హరీష్ స్కూల్స్ వారి స్పేస్ కళాశాలలో మానసధార సేవా సమితి వ్యవస్థాపకులు యం.యస్. ప్రశాంత్, హరీష్ స్కూల్ ప్రిన్సిపాల్ యం.యస్. కిరణ్ ల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంటతో పాటు మాజీ ఎమ్మెల్యే కడపల మోహన్ రెడ్డి, ఆయన సతీమణి డాక్టర్ పద్మిని, బీజేపీ మాజీ ఎం.ఎస్. పార్థసారథి, జనసేన పార్టీ కదిరి నియోజకవర్గ ఇంచార్జ్ భైరవ ప్రసాద్ లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 53 సంవత్సరాల క్రితం కర్నాటక రాష్ట్రం మైసూర్ కి చెందిన పద్మ, శ్రీనివాస్ దంపతులు కదిరి పట్టణంలో మొట్ట మొదటిసారిగా హరీష్ పాఠశాల ప్రారంభించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ పాఠశాలలో చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు దేశ, విదేశాల్లో ఐఏఎస్, ఐపిఎస్, డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లు, రాజకీయ నాయకులు తదితర పెద్దపెద్ద రంగాల్లో స్థిరపడ్డారన్నారు. చీకటిలో మగ్గుతున్న ఎంతోమంది పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన విద్యాసంస్థ హరీష్ పాఠశాల అని కొనియాడారు. చదువుతో పాటు క్రమశిక్షణకు మారుపేరు హరీష్ పాఠశాల అన్నారు. కాగా భారతీయ సంస్కృతిలో గురువు స్థానం ఎంతో విశిష్టమైనదని, గౌరవప్రదమైనదని, ప్రతి విద్యార్థి విజయం వెనుక ఉపాధ్యాయుల ప్రభావం ఎక్కువ ఉంటుందన్నారు. పిల్లల భవిష్యత్తును ముందుగా గుర్తించే వారు ఉపాధ్యాయులు మాత్రమే అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యతను వెలికి తీసి



వారిని ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. చరిత్ర, ఇతిహాసాల్లో కూడా ప్రతి వ్యక్తి విజయం వెనుక వారిని ప్రేరేపించిన గురువుల ప్రధాన పాత్ర ఉంటుందని, వారితోపాటు వారి గురువులను కూడా మనం గుర్తు చేసుకోవడం జరుగుతుందన్నారు. జీవన శైలిని ఎవరు నేర్పిస్తారో వారిని గురువులుగా భావిస్తామని తెలిపారు. సమాజాన్ని ఉత్తమంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషిస్తున్నారని, పాఠశాల స్థాయి నుంచే పిల్లల్ని చెడు అలవాట్లు బారిన పడనీయకుండా, ఉత్తమ మార్గాల వైపు పయనించేలా తమ వ్యక్తిగత జీవితం, బోధనల ద్వారా కృషి చేయాలని వారు కోరారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి ప్రత్యేక స్థానం ఉందని...కొవ్వొత్తులా ఉపాధ్యాయులు తమ జీవితం ద్వారా ఇతరుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారన్నారు. తమ వద్ద విద్యనభ్యసించే విద్యార్థులను ఉన్నత స్థానానికి తీసుకువచ్చేలా గొప్ప నాయకుడిగా ఈ సమాజంలో ఉపాధ్యాయులు ఉత్తమ సేవలు అందిస్తున్నారని తెలిపారు. సమాజంలో నాగరికతకు మూల కారణం ఉపాధ్యాయులని, ఉపాధ్యాయులు తమ బోధనలతో ఎంతోమంది జీవితాల్లో మార్పు తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. తరాలు మారుతున్న కొద్దీ పాఠశాల విద్యార్థుల మానసిక స్థితిలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయన్నారు. పిల్లల మానసిక స్థితిని దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తులో మరింత సున్నితంగా విద్యాబోధన చేయాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకుంటూ విద్యార్థులను భావిభారత ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని కోరారు. మానసధార సేవా సమితి వ్యవస్థాపకులు యం.యస్. ప్రశాంత్ మాట్లాడుతూ తమ తల్లిదండ్రులు పద్మా, శ్రీనివాస్, పెద్దనాన్న నాగేంద్ర, తన సతీమణి సరిత పేర్ల మీద మానసధార సేవా సమితి ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే ఉపాధ్యాయులు దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు, గత ఏడాది మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు అవార్డులు ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఈ ట్రస్ట్ ద్వారా భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందాదుల్లా ఖాన్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## బిసి రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకర్రావు పిలుపుమేరకు

### వరద బాధితులకుఆహార పొట్లాలు, మినరల్ వాటర్ బాటిళ్లను సహాయం



**బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 5 : బాపట్ల జిల్లా పకృతి వైపరీత్యాల్లో నష్టపోయిన బాధితులకు సహాయం చేయడంలో ఆర్థిక స్థితి కలిగిన**



**వారు ముందుకురావాలని బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పాల రాజ్ కుమార్ పేర్కొన్నారు. వరద బాధితులకు సహాయం చేయమని రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకర్రావు పిలుపుమేరకు బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్ పర్యవేక్షణలో బాపట్ల పట్టణ యువజన అధ్యక్షుడు గోపీనాథ్ 600 మందికి ఆహార పొట్లాలు, మినరల్ వాటర్ బాటిళ్లను సిద్ధం చేశారు. జిల్లాలోని కొల్లూరు మండలం పెసర్లంక పంచాయతీ పరిధిలోని పల్లెకార్ల కాలనీ, మాలపల్లి, పెద్ద మాలపల్లి గ్రామాల్లోని బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో చాలా వరద నష్టం కలిగిందని స్థానికులను ఆదుకోవడానికి పెద్ద ఎత్తున దాతృత్వం కలిగిన దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు మహేష్, బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు జొన్నదల వెంకటేశ్వర్లు నియోజకవర్గం అధ్యక్షులు రాయన్ ప్రసాదు పట్టణ యువజన అధ్యక్షుడు గోపీనాథ్, నాయకులు సురేష్, మహేష్, బోరుగడ్డ వెంకటస్వామి ఉప్పలదిన్నే గీత తదితరులు పాల్గొన్నారు.**

## ఆపత్కాలంలో స్వచ్ఛందంగా సాయం అందించాలి

### ఫ్రెండ్స్ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బంద్రెడ్డి గోపి



బాపట్ల పట్టణం, (శుభోదయంన్యూస్) సెప్టెంబర్ 5 : ఆపత్కాలంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సాయం అందించడానికి ముందుకు రావాలని
ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బంద్రెడ్డి గోపి చెప్పారు ఇటీవల భారీ వర్షాలతో బాపట్ల జిల్లాలోని పలు ప్రాంతాలలో వరదలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న నేపథ్యంలో గురువారం ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లాలోని అవులవారిపాలెం గాజులంక పెసరలంక



గ్రామాలలోని ప్రజలు మంచి నీరు లేక తీవ్ర సమస్యగా ఉండటం తో ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఈ ప్రాంతాలలో వరద బాధితుల కోసం ఆహారం, మంచినీటి సదుపాయం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాల వర్షాలు, వరదలు వలన అనేక ప్రాంతాలలో ప్రజలు తీవ్ర
బ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి అండగా
నిలవాలని ఉద్దేశంతో తమ ఆర్గనైజేషన్ తరపున సభ్యుల సహకారంతో ఆహారం మంచినీరు అందించినట్లు తెలిపారు. ఇలాంటి ప్రకృతి వైపరీత్యాల వలన అనేకమంది ఆహారం కోసం అలమటిస్తారని ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా తమకు తోచిన రీతిలో
బాధితులకు అండగా నిలవాలని ఆర్గనైజేషన్ గౌరవ అధ్యక్షుడు వేజండ్ల శ్రీనివాసరావు అన్నారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి బత్తుల యజ్ఞ సురేష్, ట్రెజరర్ సువర్ణ రాజు సభ్యులు రాజా రమేష్, కందుల శ్రీకాంత్
విన్నకోట శ్రీనివాసరావు రాబర్ట్ వెస్లీ బండి
శీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.